## సూరతుల్ అంబియా మక్కీ, రుకూ-7, ఆయతె(-112

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం

1. ఇఖ్-తరబ-లిన్నాసి-హిసా-బుహుమ్-వ-హుమ్-ఫీ-గఫ్లతిమ్-ముత్-రిజూన్. 2. మా-యాతీహిమ్-మిన్-జిక్రిమ్-మిర్-రబ్బిహిమ్-ముహ్-దసిన్-ఇల్లస్తమఊహు-వ-హుమ్-యల్-అబూన్. 3. లాహి-యతన్-ఖులూ-బుహుమ్. వ-అసర్-రున్-నజ్-వల్ల. జీన-జలమూ-హల్-హాజా-ఇల్లా-బషరుమ్-మిస్-లుకుమ్-అఫ-తా-తూనస్-సిహ్ర-వ-అన్-తుమ్-తుబ్-సిరూన్. 4. ఖాల-రబ్బీ-యత్-లముల్-ఖౌల-ఫిస్-సమాఇ-వల్-అర్జి-వహు-వస్-సమీ-ఉల్-అలీమ్. 5. బల్-ఖాలూ-అజ్-గాసు-అహ్-లా-మిమ్-బలిఫ్-తరాహు-బల్-హువ-షాఇరున్-ఫల్-యాతినా-బి-ఆయతిన్-కమా-ఉర్-సిలల్-అవ్వలూన్ 6. మా-ఆమనత్-ఖబ్-లహుమ్-మిన్-ఖర్యతిన్-అహ్-లక్నాహా-అఫ-హుమ్-యూమినూన్ 7. వ-మా-అర్-నల్నా-ఖబ్ లక-ఇల్లా-రిజాలన్-నూహీ-ఇలైహిమ్-ఫస్-అలూ-అహ్-లజ్-జిక్రి-ఇన్-కున్తుమ్-లా-తత్-లమూన్. 8. వమా-జఅల్నాహుమ్-జస-దల్-లా-యాకు-లూనత్-తఆమ-వమా-కానూ-ఖాలిదీన 9. సుమ్మ-సదఖ్నా-హుముల్-వఅ్ద-ఫఅన్-జైనాహుమ్-వ-మన్-నషా ఉ-వ-అహ్-లక్-నల్-ముస్-రిఫీన్. 10. లఖద్-అన్-జల్నా-ఇలైకుమ్-కితాబన్-ఫీహి-జిక్-రుకుమ్. అఫ-లా-తత్-ఖిలూన్. 11. వ-కమ్-ఖసమ్నా-మిన్-ఖర్యతిన్-కానత్-జాలిమతన్వ-అన్షానా-బత్-దహా-ఖౌమన్-ఆఖరీన్.

اقترب للناس ١٧ ٣٢٣ الانبيآء ٢١

سورة الانبياء مكية وهي مائة واثنتا عشرة آية وسبع ركوعات

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

اِقْتَرَبَ لِلنَّاسِ حِسَابُهُمْ وَهُمْ فِيْ غَفْلَةٍ
مُّعْرِضُوْنَ ۝١ مَا يَاْتِيْهِمْ مِّنْ ذِكْرٍ مِّنْ رَّبِّهِمْ مُّحْدَثٍ اِلَّا اسْتَمَعُوْهُ
وَهُمْ يَلْعَبُوْنَ ۝٢ لَاهِيَةً قُلُوْبُهُمْ وَاَسَرُّوا النَّجْوَى الَّذِيْنَ ظَلَمُوْا
هَلْ هٰذَآ اِلَّا بَشَرٌ مِّثْلُكُمْ اَفَتَاْتُوْنَ السِّحْرَ وَاَنْتُمْ تُبْصِرُوْنَ ۝٣
قٰلَ رَبِّيْ يَعْلَمُ الْقَوْلَ فِي السَّمَآءِ وَالْاَرْضِ وَهُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ۝٤
بَلْ قَالُوْٓا اَضْغَاثُ اَحْلَامٍ بَلِ افْتَرٰىهُ بَلْ هُوَ شَاعِرٌ فَلْيَاْتِنَا
بِاٰيَةٍ كَمَآ اُرْسِلَ الْاَوَّلُوْنَ ۝٥ مَآ اٰمَنَتْ قَبْلَهُمْ مِّنْ قَرْيَةٍ اَهْلَكْنٰهَا
اَفَهُمْ يُؤْمِنُوْنَ ۝٦ وَمَآ اَرْسَلْنَا قَبْلَكَ اِلَّا رِجَالًا نُّوْحِيْٓ اِلَيْهِمْ
فَسْـَٔلُوْٓا اَهْلَ الذِّكْرِ اِنْ كُنْتُمْ لَا تَعْلَمُوْنَ ۝٧ وَمَا جَعَلْنٰهُمْ
جَسَدًا لَّا يَاْكُلُوْنَ الطَّعَامَ وَمَا كَانُوْا خٰلِدِيْنَ ۝٨ ثُمَّ صَدَقْنٰهُمُ
الْوَعْدَ فَاَنْجَيْنٰهُمْ وَمَنْ نَّشَآءُ وَاَهْلَكْنَا الْمُسْرِفِيْنَ ۝٩ لَقَدْ
اَنْزَلْنَآ اِلَيْكُمْ كِتٰبًا فِيْهِ ذِكْرُكُمْ اَفَلَا تَعْقِلُوْنَ ۝١٠ وَكَمْ قَصَمْنَا
مِنْ قَرْيَةٍ كَانَتْ ظَالِمَةً وَّاَنْشَاْنَا بَعْدَهَا قَوْمًا اٰخَرِيْنَ ۝١١

منزل ٤

### సూరతుల్ అంబియా 21 మక్కీ 112 వాక్యములు

అమిత దయాళువును ప్రేమించువాడునగు అల్లాహ్ పేర.

1. ప్రజలకు వారి తీర్పు (కాలము) సమీపించినది. వారు అజాగ్రత్త పడి విముఖులై యున్నారు. 2. వారి ప్రభువు నుండి వారివద్దకు క్రొత్తగా బోధవచ్చునపుడు దానిని పరిహసించుచు విందురు. 3. వారి హృదయములు అ శ్రద్ధ వహించి యున్నవి. దుర్మార్గులైనవారు రహస్యముగ "ఈతఁడు మీవంటి ఒక మానవుఁడే. మీరు బాగుగ తెలిసియు అతని జాలవిద్యను గూర్చి అతని వద్దకు పోయేదరా!" అని గుసగుస లాడుదురు. 4. "ఆకాశములోని భూమిలోని ప్రతిమాటయు నా ప్రభువునకు బాగుగ తెలియును. ఆతఁడు సర్వము వినువాఁడు. సర్వము తెలిసిన వాఁడు" అని ప్రవక్త పలికెను. 5. "అట్లు కాదు. ఇది (ఖురాను) కలఁతచెందిన యూహలు. అట్లు కాదు. ఆతఁడు దానిని కల్పించుకొనెను. అట్లు కాదు. అతఁడు కవి. పూర్వికులు తెచ్చినట్లు అతఁడు మావద్దకు సూచన తీసికొని రావలెను' ' అని వారు పలికిరి. 6. వీరికి మునుపు మేము ఏ పురముల వారిని నాశము చేసితిమో వారు విశ్వసింప లేదు. ఇఁక వీరు విస్వసింతురా! 7. మేము నీకు పూర్వము పురుషులను మాత్రమే ప్రవక్తగా నియమించి వారి యొద్దకు సందేశము పంపుచుంటిమి. కావున మీకు తెలియకున్నచో గ్రంథముగల వారిని అడుగుఁడు. 8. అన్నము తినకుండ నుండు నట్టి దేహము గలవారలఁగ ప్రవక్తలను మేము పుట్టింప లేదు. వారు శాశ్వతముగ నుండు వారలు కారు. 9. పిమ్మట మేము వారికి చేసిన వాగ్దానము నిర్వహించితిమి. అనఁగా వారిని మఱియు మేము ఇష్టపడిన వారిని రక్షించితిమి. మితిమీఱి పోవు వారిని మేము నశింపఁ జేసితిమి. 10. మేము మీ యొద్దకు ఖురాను గ్రంథము పంపియున్నారము. అందు మీకు బోధ గలదు. ఏమి? మీరు ఇఁకనైన గ్రహింపరా! 11. దుర్మార్గులైనట్టి వారి పెక్కు పురములను మేము నాశము చేసి యున్నారము. వారి పిదప ఇతర సంఘముల వారిని పుట్టించితిమి.

12. ఫ-లమ్మా-అహేస్సూ-బాసనా-ఇజా-హుమ్-మిన్హా-యర్-కుజూన్. 13. లా-తర్-కుజూ-వర్-జిఊ-ఇలా-మా-ఉత్రిఫ్-తుమ్-ఫీహి-వ-మసా-కినికుమ్-ల-అల్లకుమ్-తుస్-అలూన్. 14. ఖాలూ-యా-వైలనా-ఇన్నా-కున్నా-జాలిమీన్. 15. ఫమా-జాలత్-తిల్క-దఅ్-వాహుమ్-హత్తా-జఅల్నా-హుమ్-హసీదన్-ఖామిదీన్. 16. వమా-ఖలఖ్-నస్-సమాఅ-వల్-అర్జ-వమా-బైన-హుమా-లాఇబీన్. 17. లౌ-అరద్నా-అన్-నత్-ఖిజ-లహ్-వల్-లత్-తఖ-జ్నాహు-మిల్-ల-దున్నా-ఇన్-కున్నా-ఫా-ఇలీన్. 18. బల్-నఖ్-జిఫు-బిల్-హఖ్ఖి-అలల్-బాతిలి-ఫ-యద్-మగు-హూ-ఫ-ఇజా-హువ-జాహి-ఖున్. వల-కుముల్-వైలు-మిమ్మా-తసి-ఫూన్. 19. వ-లహూ-మన్-ఫిస్-సమా-వాతి-వల్-అర్జి. వ-మన్-ఇన్-దహూ-లా-యస్-తక్-బిరూన-అన్-ఇబా-దతిహీ-వలా-యస్-తహ్-సిరూన్. 20. యు-సబ్బి-హూనల్-లైల-వన్-నహార-లా-యఫ్-తురూన్. 21. అమిత్-తఖజూ-ఆలి-హతమ్-మినల్-అర్జి-హుమ్-యున్-షిరూన్. 22. లౌ-కాన-ఫీహిమా-ఆలి-హతున్-ఇల్-లల్లాహు-ల-ఫస-దతా-ఫ-సుబ్-హానల్లాహి-రబ్బిల్-అర్షి-అమ్మా-యసిఫూన్. 23. లా-యుస్-అలు-అమ్మా-యఫ్-అలు-వ-హుమ్-యుస్-అలూన్. 24. అమిత్-తఖజూ-మిన్-దూనిహీ-ఆలిహతన్. ఖుల్-హాతూ-బుర్హా-నకుమ్-హాజా-జిక్రు-మన్-మఇయ-వ-జిక్రు-మన్-ఖబ్లీ-బల్-అక్-స-రుహుమ్-లా-యఅ్-లమూనల్-హఖ్ఖ-ఫ-హుమ్-ముఅ్-రిజూన్.

الانبیآء ۲۱ ۳۲۴ اقترب للناس ۱۷

فَلَمَّآ اَحَسُّوْا بَاْسَنَآ اِذَا هُمْ مِّنْهَا یَرْكُضُوْنَ ۝۱۲ لَا تَرْكُضُوْا وَ
ارْجِعُوْٓا اِلٰى مَآ اُتْرِفْتُمْ فِیْهِ وَمَسٰكِنِكُمْ لَعَلَّكُمْ تُسْــَٔلُوْنَ ۝۱۳
قَالُوْا یٰوَیْلَنَآ اِنَّا كُنَّا ظٰلِمِیْنَ ۝۱۴ فَمَا زَالَتْ تِّلْكَ دَعْوٰىهُمْ حَتّٰى
جَعَلْنٰهُمْ حَصِیْدًا خٰمِدِیْنَ ۝۱۵ وَمَا خَلَقْنَا السَّمَآءَ وَالْاَرْضَ
وَمَا بَیْنَهُمَا لٰعِبِیْنَ ۝۱۶ لَوْ اَرَدْنَآ اَنْ نَّتَّخِذَ لَهْوًا لَّاتَّخَذْنٰهُ
مِنْ لَّدُنَّآ ۖۗ اِنْ كُنَّا فٰعِلِیْنَ ۝۱۷ بَلْ نَقْذِفُ بِالْحَقِّ عَلَى الْبَاطِلِ
فَیَدْمَغُهٗ فَاِذَا هُوَ زَاهِقٌ ؕ وَلَكُمُ الْوَیْلُ مِمَّا تَصِفُوْنَ ۝۱۸
وَلَهٗ مَنْ فِی السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَمَنْ عِنْدَهٗ لَا یَسْتَكْبِرُوْنَ
عَنْ عِبَادَتِهٖ وَلَا یَسْتَحْسِرُوْنَ ۝۱۹ یُسَبِّحُوْنَ الَّیْلَ وَالنَّهَارَ
لَا یَفْتُرُوْنَ ۝۲۰ اَمِ اتَّخَذُوْٓا اٰلِهَةً مِّنَ الْاَرْضِ هُمْ یُنْشِرُوْنَ ۝۲۱
لَوْ كَانَ فِیْهِمَآ اٰلِهَةٌ اِلَّا اللّٰهُ لَفَسَدَتَا ۚ فَسُبْحٰنَ اللّٰهِ رَبِّ
الْعَرْشِ عَمَّا یَصِفُوْنَ ۝۲۲ لَا یُسْــَٔلُ عَمَّا یَفْعَلُ وَهُمْ
یُسْــَٔلُوْنَ ۝۲۳ اَمِ اتَّخَذُوْا مِنْ دُوْنِهٖٓ اٰلِهَةً ؕ قُلْ هَاتُوْا
بُرْهَانَكُمْ ۚ هٰذَا ذِكْرُ مَنْ مَّعِیَ وَذِكْرُ مَنْ قَبْلِیْ ؕ
بَلْ اَكْثَرُهُمْ لَا یَعْلَمُوْنَ ۙ الْحَقَّ فَهُمْ مُّعْرِضُوْنَ ۝۲۴

منزل ۴

12. ఆ దుర్మార్గులు మా శిక్షను చూచి పురము నుండి పరుగెత్త సాగిరి. 13. "మీరు పరుగెత్తకుఁడు. మీ సౌఖ్యముల వైపునకును మీ నివాసముల వైపునకును తిరిగి పొండు. ఎవరైన మిమ్ము అడుగుదురు రేమో!" అని మేము పలికితిమి. 14. "మాపాడుగాను! నిశ్చయముగ మేమే దుర్మార్గులమై యుంటిమి" అని మొఱపెట్టుకొనసాగిరి. 15. ఆ పిదప కోయఁబడిన పైరు వలెను, చల్లారిన అగ్ని వలెను. వారిని మేము చేసివేయు నంత వఱకు వారట్లు పలుకుచునే యుండిరి. 16. మేము ఆకాశమును భూమిని ఆ రెంటి మధ్యనున్న సమస్తమును ఆటగా పుట్టింపలేదు. 17. మేము ఆటగాఁ జేసికొన వలెనని కోరి యున్నచో మా వద్దనున్న దానిని చేసికొని యుందుము. 18. ఇట్లు కాదు. మేము సత్యమును అసత్యముపై విసరి కొట్టు చున్నాము. అది దాని తల పగులఁగొట్టు చున్నది. తక్షణము అసత్యము నశించి పోవుచున్నది. మీరు కల్పించు దానిని బట్టి మీకు వినాశమున్నది. 19. ఆకాశములలోను భూమిలో నుండు సమస్తము అతనిదే. అతని యొద్ద నుండువారు అతని ప్రార్థించుటను గూర్చి అవమానమని తలంపరు. మఱియు అలసిపోరు. 20. వారు రేయింబవళ్లు అలసట నొందక ధ్యానించు చుందురు. 21. ఏమి? వారు భూ సంబంధమైన వస్తువులను దైవములఁగ కల్పించి కొనిరా! అని వారిని సజీవులను జేసి లేపునా! 22. భూమ్యాకాశములందు అల్లాః తప్ప వేఱు దైవములే యుండినచో భూమ్యాకాశములు నాశమైయుండును. కావున సింహాసనమునకు ప్రభువగు దేవుఁడు. వారు పలుకు విషయములతో సంబంధము లేని పరమపవిత్రుఁడు. 23. తాను చేయు దానిఁగూర్చి దేవుఁడు ప్రశ్నింపఁబడఁడు. మఱియు వారు ప్రశ్నింపఁబడుదురు. 24. ఏమి వారు దేవునివదలి యితర దైవములను కల్పించికొని యున్నారా! మీ ప్రమాణమును దీసి కొని రండు. ఇది నాతోపాటు ఉన్నవారి గ్రంథము. మఱియు నాకు పూర్వముండిన వారి గ్రంథములు అని పలుకుము. వారిలో పెక్కురు సత్యమును గ్రహింపరు. కావున వారు తిరస్కరించు చున్నారు.

25. వమా-అర్‌సల్నా-మిన్-ఖబ్-లిక-మిర్-రసూలిన్-
ఇల్లా-నూహీ-ఇలైహి-అన్నహూ-లా-ఇలాహ-ఇల్లా-అన-
ఫత్-బుదూని. 26. వ-ఖాలుత్-తఖ-జర్-రహ్మాను-
వదలన్-సుబ్-హానహూ. బల్-ఇబా-దుమ్-ముక్-రమూన్.
27. లా-యస్-బిఖూనహూ-బిల్-ఖౌలి-వహుమ్-బిఅమ్-
రిహీ-యత్‌మలూన్. 28. యత్-లము-మా-బైన-ఐదీ-
హిమ్-వమా-ఖల్-ఫహుమ్-వలా-యష్-ఫ-ఊన-ఇల్లా-లి-
మనిర్-తజా-వ-హుమ్-మిన్-ఖష్-యతిహీ-ముష్-ఫిఖూన్.
29. వ-మన్-యఖుల్-మిన్-హుమ్-ఇన్నీ-ఇలా-హుమ్-
మిన్-దూనిహీ-ఫజా-లిక-నజ్-జీహి-జహన్నమ. కజాలిక-
నజ్-జీజ్-జాలిమీన్. 30. అవ-లమ్-యరల్ల-జీన-
కఫరూ-అన్నస్-సమా-వాతి-వల్-అర్జ-కానతా-రత్-ఖన్-
ఫ-ఫతఖ్నా-హుమా. వ-జ-అల్నా-మినల్-మాఇ-కుల్ల-
షైఇన్-హయ్యిన్. అఫ-లా-యూమినూన్. 31. వజ-అల్నా-
ఫిల్-అర్జి-రవా-సియ-అన్-తమీద-బిహిమ్-వ-
జఅల్నా-ఫీహా-ఫిజాజన్-సుబులల్-ల-అల్లహుమ్-యహ్-
తదూన్. 32. వ-జఅల్-నస్-సమాఅ-సఖ్-ఫమ్-మహ్-
ఫూజన్-వహుమ్-అన్-ఆయా-తిహా-ముత్-రిజూన్. 33.
వ-హువల్-లజీ-ఖలఖల్-లైల-వన్-నహార-వష్-షమ్‌స-
వల్-ఖమర. కుల్లున్-ఫీ-ఫలకిన్-యస్-బహూన్. 34.
వమా-జఅల్నా-లి-బషరిమ్-మిన్-ఖబ్-లికల్-ఖుల్‌ద.
అఫ-ఇమ్-మిత్త-ఫ-హుముల్-ఖాలి-దూన్. 35. కుల్లు-
నఫ్‌సిన్-జాఇ-ఖతుల్-మౌతి. వ-నబ్-లూకుమ్-బిష్-షర్రి-
వల్-ఖైరి-ఫిత్-నతన్. వ-ఇలైనా-తుర్-జఊన్.

اقترب للناس ١٧ ٣٢٥ الانبياء ٢١

وَمَا أَرْسَلْنَا مِن قَبْلِكَ مِن رَّسُولٍ إِلَّا نُوحِيٓ إِلَيْهِ أَنَّهُ
لَآ إِلَٰهَ إِلَّآ أَنَا۠ فَاعْبُدُونِ ﴿٢٥﴾ وَقَالُوا اتَّخَذَ الرَّحْمَٰنُ وَلَدًا
سُبْحَٰنَهُ بَلْ عِبَادٌ مُّكْرَمُونَ ﴿٢٦﴾ لَا يَسْبِقُونَهُ بِالْقَوْلِ وَهُم
بِأَمْرِهِ يَعْمَلُونَ ﴿٢٧﴾ يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ وَ
لَا يَشْفَعُونَ إِلَّا لِمَنِ ارْتَضَىٰ وَهُم مِّنْ خَشْيَتِهِ مُشْفِقُونَ ﴿٢٨﴾
وَمَن يَقُلْ مِنْهُمْ إِنِّيٓ إِلَٰهٌ مِّن دُونِهِ فَذَٰلِكَ نَجْزِيهِ جَهَنَّمَ
كَذَٰلِكَ نَجْزِي الظَّٰلِمِينَ ﴿٢٩﴾ أَوَلَمْ يَرَ الَّذِينَ كَفَرُوٓا أَنَّ
السَّمَٰوَٰتِ وَالْأَرْضَ كَانَتَا رَتْقًا فَفَتَقْنَٰهُمَا وَجَعَلْنَا مِنَ الْمَآءِ
كُلَّ شَيْءٍ حَيٍّ أَفَلَا يُؤْمِنُونَ ﴿٣٠﴾ وَجَعَلْنَا فِي الْأَرْضِ رَوَٰسِيَ أَن
تَمِيدَ بِهِمْ وَجَعَلْنَا فِيهَا فِجَاجًا سُبُلًا لَّعَلَّهُمْ يَهْتَدُونَ ﴿٣١﴾
وَجَعَلْنَا السَّمَآءَ سَقْفًا مَّحْفُوظًا وَهُمْ عَنْ ءَايَٰتِهَا مُعْرِضُونَ ﴿٣٢﴾
وَهُوَ الَّذِي خَلَقَ اللَّيْلَ وَالنَّهَارَ وَالشَّمْسَ وَالْقَمَرَ كُلٌّ
فِي فَلَكٍ يَسْبَحُونَ ﴿٣٣﴾ وَمَا جَعَلْنَا لِبَشَرٍ مِّن قَبْلِكَ الْخُلْدَ
أَفَإِيْن مِّتَّ فَهُمُ الْخَٰلِدُونَ ﴿٣٤﴾ كُلُّ نَفْسٍ ذَآئِقَةُ
الْمَوْتِ وَنَبْلُوكُم بِالشَّرِّ وَالْخَيْرِ فِتْنَةً وَإِلَيْنَا تُرْجَعُونَ ﴿٣٥﴾

منزل ٤

25. నీకు పూర్వము మేము పంపిన ప్రతి ప్రవక్తకును "నేను దప్ప వేఱు ఆరాధింపఁదగిన దేవుఁడు లేఁడు. కావున నన్నే ఆరాధింపుఁడు" అని సందేశము పంపియున్నారము. 26. వారు "దేవుఁడు, (దేవదూతలను) పుత్రులఁగఁజేసికొని యున్నాఁడు" అని పలుకుదురు. ఆతఁడు పరమ పవిత్రుఁడు. అట్లు కాదు. వారు (ఆ దేవదూతలు) గౌరవము గల దాసులు". 27. వారు ఆతనిని మించి మాటలాడ లేరు. వారు ఆతని యాజ్ఞ ప్రకారము పనిచేయుదురు. 28. వారికి ముందున్నవియు వారికి వెనుకున్నవియు ఆతనికి బాగుగ తెలియును. ఆతఁడు ఇష్టపడిన వారి విషయమున తప్ప ఇతరులను గూర్చి వారు సిఫారసు చేయరు వారు ఆతని భయముచే భీతిల్లుచున్నారు. 29. వారిలో నెవఁడైన "దేవుఁడే కాక నేను కూడా ఆరాధింపఁదగినవాఁడను" అని పలికినచో వానికి నరక శిక్ష నొసంగుదుము. ఇట్లు మేము దుర్మార్గులను శిక్షింతుము. 30. ఏమి ఆకాశమును భూమియు కలిసికొని యుండఁగ మేము వానిని విప్పి వేసితిమి అను విషయము తిరస్కరించునట్టి వారికి తెలియకున్నదా! మేము నీటితో ప్రతి ప్రాణిని చేసితిమి. మఱేమి వారు విశ్వసింపరు. 31. భూమి వారితో పాటు కదలకుండుటకై అందు పర్వతముల నుంచితిమి. వారు తమ గమ్యస్థానము చేరుటకు అందు వెడల్పు అయిన మార్గము లేర్పరచితిమి. 32. ఆకాశమును భద్రముగ నుండు కప్పుగఁ జేసితిమి. వారు అందలి సూచనలను గమనింపకున్నారు. 33. ఆతఁడే రేయింబవళ్లను, సూర్యచంద్రులను చేసినది. ప్రతిదియు తన తన స్థానములో తిరుగుచున్నది. 34. నీకు పూర్వము ఏ మానవుఁడును శాశ్వతముగ జీవించి యుండునట్లుగ మేము చేయలేదు. ఏమి నీవు చనిపోయినచో వారు శాశ్వతముగ నుందురా! 35. ప్రతి యాత్మయు చావు రుచి పొందవలసి యున్నది. మేము కీడుతో మేలుతో మిమ్ము బాగుగ పరీక్షింతుము. మీరందఱు మా వద్దకు మరలి వత్తురు.

36. వ-ఇజా-రఆ-కల్ల-జీన -కఫరూ-ఇన్-యత్-తఖిజూనక-ఇల్లా-హుజువా.అ-హాజల్లజీ-యజ్-కురు-ఆలి-హతకుమ్-వహుమ్-బి-జిక్-రిర్-రహ్మాని-హుమ్-కాఫిరూన్. 37. ఖులి-ఖల్-ఇన్సాను-మిన్-అజలిన్. స-ఉరీకుమ్-ఆయాతీ-ఫలా-తస్-తఅ-జిలూని. 38. వ-యఖూలూన-మతా-హాజల్-వఅదు-ఇన్-కున్తుమ్-సాదిఖీన్. 39. లౌ-యత్-లముల్-లజీన-కఫరూ-హీన-లాయకుఫ్-ఫూన-అన్-వుజూహి-హిమున్-నార-వలా-అన్-జుహూ-రిహిమ్-వలా-హుమ్-యున్-సేరూన్. 40. బల్-తాతీ-హిమ్-బగ్-తతన్-ఫ-తబ్-హతుహుమ్-ఫలా-యస్-తతీ-ఊన-రద్దహా-వలా-హుమ్-యున్-జరూన్. 41. వల-ఖదిస్-తుహ్-జిఅ-బి-రుసులిమ్-మిన్-ఖబ్లిక-ఫ-హాఖ-బిల్ల-జీన-సఖిరూ-మిన్హుమ్-మాకానూ-బిహీ-యస్-తహ్-జిఊన్. 42. ఖుల్-మన్-యక్-లఉ-కుమ్-బిల్-లైలి-వన్-నహారి-మినర్-రహ్మాని-బల్-హుమ్-అన్-జిక్రి-రబ్బిహిమ్-ముఅ్-రిజూన్. 43. అమ్-లహుమ్-ఆలి-హతున్-తమ్-నఉ-హుమ్-మిన్-దూనినా. లా-యస్-తతీ-ఊన-నస్ర-అన్ ఫుసిహిమ్-వలా-హుమ్-మిన్నా-యుస్-హబూన్. 44. బల్-మత్తఅ్నా-హా-ఉలాఇ-వ-ఆబా-అహుమ్-హత్తా-తాల-అలై-హిముల్-ఉమురు. అఫలా-యరౌన-అన్నా-నాతిల్-అర్జ-నన్-ఖుసుహా-మిన్-అత్-రాఫిహా. అఫ-హుముల్-గాలి-బూన్. 45. ఖుల్-ఇన్నమా-ఉన్-జిరు-కుమ్-బిల్-వహీఇ-వలా-యస్-మఉస్-సుమ్ముద్-దుఆఅ-ఇజా-మా-యున్-జరూన్.



وَاِذَا رَاٰكَ الَّذِيْنَ كَفَرُوْٓا اِنْ يَّتَّخِذُوْنَكَ اِلَّا هُزُوًا ۭ اَهٰذَا
الَّذِيْ يَذْكُرُ اٰلِهَتَكُمْ ۚ وَهُمْ بِذِكْرِ الرَّحْمٰنِ هُمْ كٰفِرُوْنَ ﴿٣٦﴾
خُلِقَ الْاِنْسَانُ مِنْ عَجَلٍ ۭ سَاُورِيْكُمْ اٰيٰتِيْ فَلَا تَسْتَعْجِلُوْنِ ﴿٣٧﴾
وَيَقُوْلُوْنَ مَتٰى هٰذَا الْوَعْدُ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿٣٨﴾ لَوْ يَعْلَمُ
الَّذِيْنَ كَفَرُوْا حِيْنَ لَا يَكُفُّوْنَ عَنْ وُّجُوْهِهِمُ النَّارَ وَلَا
عَنْ ظُهُوْرِهِمْ وَلَا هُمْ يُنْصَرُوْنَ ﴿٣٩﴾ بَلْ تَاْتِيْهِمْ بَغْتَةً
فَتَبْهَتُهُمْ فَلَا يَسْتَطِيْعُوْنَ رَدَّهَا وَلَا هُمْ يُنْظَرُوْنَ ﴿٤٠﴾
وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّنْ قَبْلِكَ فَحَاقَ بِالَّذِيْنَ سَخِرُوْا
مِنْهُمْ مَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ﴿٤١﴾ قُلْ مَنْ يَّكْلَؤُكُمْ بِالَّيْلِ
وَالنَّهَارِ مِنَ الرَّحْمٰنِ ۭ بَلْ هُمْ عَنْ ذِكْرِ رَبِّهِمْ مُّعْرِضُوْنَ ﴿٤٢﴾
اَمْ لَهُمْ اٰلِهَةٌ تَمْنَعُهُمْ مِّنْ دُوْنِنَا ۭ لَا يَسْتَطِيْعُوْنَ نَصْرَ
اَنْفُسِهِمْ وَلَا هُمْ مِّنَّا يُصْحَبُوْنَ ﴿٤٣﴾ بَلْ مَتَّعْنَا هٰٓؤُلَاۗءِ وَ
اٰبَاۗءَهُمْ حَتّٰى طَالَ عَلَيْهِمُ الْعُمُرُ ۭ اَفَلَا يَرَوْنَ اَنَّا نَاْتِي
الْاَرْضَ نَنْقُصُهَا مِنْ اَطْرَافِهَا ۭ اَفَهُمُ الْغٰلِبُوْنَ ﴿٤٤﴾ قُلْ اِنَّمَآ
اُنْذِرُكُمْ بِالْوَحْيِ ڮ وَلَا يَسْمَعُ الصُّمُّ الدُّعَاۗءَ اِذَا مَا يُنْذَرُوْنَ ﴿٤٥﴾

منزل ٤

36. తిరస్కరించునట్టి అవిశ్వాసులు నిన్ను చూచి నపుడు నీతో పరిహాసము లాడసాగుదురు. "ఈతఁడేనా మీ దైవములను గూర్చి (నింద్యమైన) మాటలు పలుకువాఁడు" అని పలుకుదురు. వారు దేవుని విషయము తిరస్కరించు వారలుగ నున్నారు. 37. మానవుఁడు ఆత్రగాఁడుగ పుట్టింపఁబడెను. ఇఁక మీకు నా సూచనలను చూపుదును. కావున నన్ను తొందర పెట్టకుఁడు. 38. "మీరు సత్యవంతులే అయినచో ఈ వాగ్దానము ఎపుడు సంభవించును" అని వారు పలుకుచున్నారు. 39. తిరస్కరించునట్టి అవిశ్వాసులు తమ ముఖముల నుండి గాని తమ వీఁపులనుండి గాని అగ్నిని తొలఁగింపఁజాలని కాలమును, వారికి సహాయము లభింపఁజాలని కాలమును, వచ్చును అని వారికి తెలిసియున్నచో (వారట్లు పలికి యుండరు.) 40. అట్లు కాదు. అది వారిపై ఆకస్మికముగ వచ్చి పడినపుడు వారి తెలివి తేటలను పోఁగొట్టును. కావున వారు దానిని ఆటంక పఱుపఁ జాలరు. మఱియు వారికి వ్యవధి లభింప నేరదు. 41. పూర్వము వచ్చిన ప్రవక్తలఁ గూర్చి పరిహాసము లాడఁబడెను. పిమ్మట ఎద్దానిఁ గూర్చి పరిహాసము లాడుచుండిరో అది పరిహాసములాడిన వారిపైఁబడెను. 42. ఎవరు? రేయింబవళ్లు మిమ్ము దేవుని (శిక్ష) నుండి కాపాడు చున్నారు" అని ఓ ప్రవక్తా! పలుకుము. అట్లు కాదు. వారు తమ ప్రభువు ధ్యానము నుండి ముఖము త్రిప్పికొని యున్నారు. 43. మేము దప్ప వారిని కాపాడునట్టి వేఱు దైవములు గలవా! వారు తమకు తామే సహాయము చేసికొనలేరు. మాకు పోటిగా వారికి ఎవరును తోడుపడు వారు లేరు. 44. అట్లుకాదు. మేము వారికిని వారి తాత ముత్తాలకును సంపదల నొసంగి యున్నాము. అట్లు చాల కాలము వారికిఁగడచినది. ఏమి? మేము భూమిని దాని నాలుగు దిశల కొనల నుండి తగ్గించుచు వచ్చుట వారు చూచుట లేదా? ఇఁక వారు జయింపఁగలరా! 45. "నేను దేవుని సందేశము ననుసరించి మిమ్ము భయపెట్టుచున్నాను" అని ఓ ప్రవక్తా! పలుకుము. భయబోధ చేయునపుడు ఈ చెవిటి వారు దానిని వినరు.

46. వ-లఇమ్-మస్సత్-హుమ్-నఫ్-హేతుమ్-మిన్-
అజాబి-రబ్బిక-ల-యఖూలున్న-యా-వైలనా-ఇన్నా-
కున్నా-జాలిమీన్. 47. వ-నజఉల్-మవాజీనల్-ఖిస్తే-
లి-యౌమిల్-ఖియా-మతి-ఫలా-తుజ్-లము-నఫ్-సున్-
షైఆ.వ-ఇన్-కాన-మిస్-ఖాల-హబ్బ-తిమ్-మిన్-ఖర్-
దలిన్-అతైనా-బిహా. వ-కఫా-బినా-హాసిబీన్. 48. వల-
ఖద్-ఆతైనా-మూసా-వ-హారూనల్-ఫుర్-ఖాన-వ-జియా-
అన్-వ-జిక్-రల్-లిల్-ముత్త-ఖీన్ 49. అల్ల-జీన-యఖ్-
షౌన-రబ్బ-హుమ్-బిల్. గైబి-వహుమ్-మినస్-సాఅతి-
ముష్-ఫిఖూన్. 50. వ-హాజా-జిక్రుమ్-ముబారకున్-అన్-
జల్నాహు-అఫ-అన్తుమ్-లహూ-మున్-కిరూన్. 51. వల-
ఖద్-ఆతైనా-ఇబ్రాహీమ-రుష్-దహూ-మిన్-ఖబ్లు-వ-
కున్నా-బిహీ-ఆలిమీన్. 52. ఇజ్-ఖాల-లి-అబీహి-వ-
ఖౌమిహీ-మా-హాజిహిత్-తమా-సీలుల్-లతీ-అన్తుమ్-
లహా ఆకి-ఫూన్. 53. ఖాలూ-వజద్నా-ఆబాఅనా-లహా-
ఆబిదీన్. 54. ఖాల-లఖద్-కున్-తుమ్-అన్తుమ్-వ.
ఆబా-ఉకుమ్-ఫీ-జలా-లిమ్-ముబీన్. 55. ఖాలూ-అజీ-
తనా-బిల్-హఖ్ఖే-ఖీ-అమ్-అన్త-మినల్-లాఇబీన్. 56.
ఖాల-బల్-రబ్బుకుమ్-రబ్బుస్-సమావాతి-వల్-అర్జిల్ల-
జీ-ఫతర-హున్న-వ-అన-జాలికుమ్-మినష్-షాహిదీన్.
57. వతల్లాహి-లఅకీ-దన్న-అస్నామకుమ్-బఅ్ద-
అన్తువల్లూ-ముద్-బిరీన్.

اقترب للناس ١٧ ٣٢٧ الانبياء ٢١

وَلَئِن مَّسَّتْهُمْ نَفْحَةٌ مِّنْ عَذَابِ رَبِّكَ لَيَقُولُنَّ يَٰوَيْلَنَآ
إِنَّا كُنَّا ظَٰلِمِينَ ﴿٤٦﴾ وَنَضَعُ الْمَوَٰزِينَ الْقِسْطَ لِيَوْمِ الْقِيَٰمَةِ
فَلَا تُظْلَمُ نَفْسٌ شَيْـًٔا ۖ وَإِن كَانَ مِثْقَالَ حَبَّةٍ مِّنْ
خَرْدَلٍ أَتَيْنَا بِهَا ۗ وَكَفَىٰ بِنَا حَٰسِبِينَ ﴿٤٧﴾ وَلَقَدْ ءَاتَيْنَا
مُوسَىٰ وَهَٰرُونَ الْفُرْقَانَ وَضِيَآءً وَذِكْرًا لِّلْمُتَّقِينَ ﴿٤٨﴾
الَّذِينَ يَخْشَوْنَ رَبَّهُم بِالْغَيْبِ وَهُم مِّنَ السَّاعَةِ
مُشْفِقُونَ ﴿٤٩﴾ وَهَٰذَا ذِكْرٌ مُّبَارَكٌ أَنزَلْنَٰهُ ۚ أَفَأَنتُمْ لَهُۥ
مُنكِرُونَ ﴿٥٠﴾ وَلَقَدْ ءَاتَيْنَآ إِبْرَٰهِيمَ رُشْدَهُۥ مِن قَبْلُ وَ
كُنَّا بِهِۦ عَٰلِمِينَ ﴿٥١﴾ إِذْ قَالَ لِأَبِيهِ وَقَوْمِهِۦ مَا هَٰذِهِ التَّمَاثِيلُ
الَّتِىٓ أَنتُمْ لَهَا عَٰكِفُونَ ﴿٥٢﴾ قَالُوا۟ وَجَدْنَآ ءَابَآءَنَا لَهَا
عَٰبِدِينَ ﴿٥٣﴾ قَالَ لَقَدْ كُنتُمْ أَنتُمْ وَءَابَآؤُكُمْ فِى ضَلَٰلٍ
مُّبِينٍ ﴿٥٤﴾ قَالُوٓا۟ أَجِئْتَنَا بِالْحَقِّ أَمْ أَنتَ مِنَ اللَّٰعِبِينَ ﴿٥٥﴾
قَالَ بَل رَّبُّكُمْ رَبُّ السَّمَٰوَٰتِ وَالْأَرْضِ الَّذِى
فَطَرَهُنَّ وَأَنَا۠ عَلَىٰ ذَٰلِكُم مِّنَ الشَّٰهِدِينَ ﴿٥٦﴾ وَ
تَاللَّهِ لَأَكِيدَنَّ أَصْنَٰمَكُم بَعْدَ أَن تُوَلُّوا۟ مُدْبِرِينَ ﴿٥٧﴾

منزل ٤

46. నీ ప్రభువు శిక్ష. కొంచెము వారికి సోఁకినచో మా పాడుగాను! మేమే పాపాత్ములమై యుంటిమి అని తప్పక
పలుకుదురు. 47. మేము తీర్పు దినమందు న్యాయమైన త్రాసులను ఉంచెదము. కావున ఏ యాత్మకును కొంచమైన
అన్యాయము జరుగదు. అవగింజంత కర్మముండినను మేము దానిని తెచ్చెదము. మేము లెక్క చూచుటకు
చాలుదుము. 48. తీర్పు చేయునట్టియు, జ్యోతిగలదియు భక్తులకు బోధించు నట్టియుఅగు గ్రంథమును మేము
మూసా హారూనులకు నొసంగితిమి. 49. ఆ భక్తులు, తమ ప్రభువును చూడకయే ఆతనికి భయపడునట్టివారు.
వారు తీర్పుదినముఁ గూర్చి భయము గలవారు. 50. ఇది (ఖురాను) మేము పంపినట్టి చాల శుభములు గల బోధ.
ఇఁక మీరు దానిని తిరస్కరింతురా! 51. ముందు మేము ఇబ్రాహీమునకు ఆతనికి (తగిన) సుజ్ఞానమొసంగి
యున్నారము. మేము ఆతనిని బాగుగ నెఱుంగుదుము. 52 : 53. ఆతఁడు తన తండ్రితో తన బంధుజనులతో
"ఏమి? ఈ విగ్రహములు. మీరు వీని యెదుట (పూజించుటకు) కూర్చుండి యున్నారు" అని పలికినపుడు వారు
"మా తాత ముత్తాతలు వీనిని పూజించుచు వచ్చుట మేము చూచితిమి" అని పలికిరి. 54. నిశ్చయముగ మీరును
మీతాత ముత్తాతలును స్పష్టమైన దుర్మార్గమున పడియుండిరి" అని ఇబ్రాహీము పలికెను. 55. "ఏమి? నీవు మా
వద్దకు సత్యమును దీసికొని వచ్చితివా! లేక ఆటలాడు చున్నావా!" అని వారు పలికిరి. 56. అట్లు కాదు. భూమ్యాకాశముల
ప్రభువు మీ ప్రభువు. ఆతఁడే వానిని సృష్టించెను. నేను దానిఁ గూర్చి సాక్ష్యమిచ్చు వాఁడను. 57. దేవుని సాక్షి! మీరు
వెళ్లి పోయిన తరువాత మీ విగ్రహముల పని చేయుదును" అని ఇబ్రాహీము పలికెను.

58. ఫ-జతేల-హుమ్-జుజా-జేన్-ఇల్లా-కబీ-రల్-లహుమ్-లతేల్ల-హుమ్-ఇలైహి-యర్-జిఊన్. 59. ఖాలూ-మన్-ఫతేల-హాజా-బి-ఆలి-హతినా-ఇన్నహూ-ల-మినజ్-జాలిమీన్. 60. ఖాలూ-సమి-త్నా-ఫతన్-యజ్-కురుహుమ్-యుఖాలు-లహూ-ఇబ్రాహీమ్. 61. ఖాలూ-ఫాతూ-బిహీ-తేలా-అత్-యునిన్-నాసి-లతేల్ల-హుమ్-యష్-హదూన్. 62. ఖాలూ-అ-అన్త-ఫ-తేల్త-హాజా-బి-ఆలి-హతినా-యా-ఇబ్రాహీమ్. 63. ఖాల-బల్-ఫతేలహూ-కబీ-రుహుమ్-హాజా-ఫస్-అలూహుమ్-ఇన్కానూ-యన్-తి-ఖూన్. 64. ఫ-రజఊ-ఇలా-అన్-ఫుసిహిమ్-ఫ-ఖాలూ-ఇన్న-కుమ్-అన్-తుముజ్-జాలిమూన్. 65. సుమ్మ-నుకిసూ-తేలా-రుఊ-సిహిమ్-లఖద్-తేలిమ్త-మా-హాఉలాఇ-యన్-తిఖూన్. 66. ఖాల-అఫ-తత్-బుదూన-మిన్-దూనిల్లాహి-మాలా-యన్-ఫఉకుమ్-షైఅన్-వలా-యజుర్రుకుమ్. 67. ఉఫ్-ఫిల్-లకుమ్-వ-లిమా-తత్-బుదూన-మిన్-దూనిల్లాహి. అఫ-లా-తత్-ఖిలూన్. 68. ఖాలూ-హర్రిఖూహు-వన్-సురూ-ఆలి-హతకుమ్-ఇన్-కున్తుమ్-ఫాఇలీన్. 69. ఖుల్నా-యా-నారు-కూనీ-బర్దన్-వ-సలా-మన్-తేలా-ఇబ్రాహీమ్. 70. వ-అరాదూ-బిహీ-కైదన్-ఫ-జతేల్నా-హుముల్-అఖ్-సరీన్. 71. వ-నజ్-జైనాహు-వ-లూతేన్-ఇలల్-అర్-జిల్-లతీ-బారక్నా-ఫీహా-లిల్-తేలమీన్. 72. వ-వ-హబ్నా-లహూ-ఇస్-హాఖ-వ-యత్-ఖూబ-నాఫి-లతన్. వ-కుల్లన్-జతేల్నా-సాలిహీన్.

اقترب للناس ١٧ ٣٢٨ الانبيآء ٢١

فَجَعَلَهُمْ جُذٰذًا اِلَّا كَبِيْرًا لَّهُمْ لَعَلَّهُمْ اِلَيْهِ يَرْجِعُوْنَ ﴿٥٨﴾
قَالُوْا مَنْ فَعَلَ هٰذَا بِاٰلِهَتِنَآ اِنَّهٗ لَمِنَ الظّٰلِمِيْنَ ﴿٥٩﴾ قَالُوْا
سَمِعْنَا فَتًى يَّذْكُرُهُمْ يُقَالُ لَهٗٓ اِبْرٰهِيْمُ ﴿٦٠﴾ قَالُوْا
فَاْتُوْا بِهٖ عَلٰٓى اَعْيُنِ النَّاسِ لَعَلَّهُمْ يَشْهَدُوْنَ ﴿٦١﴾ قَالُوْٓا
ءَاَنْتَ فَعَلْتَ هٰذَا بِاٰلِهَتِنَا يٰٓاِبْرٰهِيْمُ ﴿٦٢﴾ قَالَ بَلْ فَعَلَهٗ
كَبِيْرُهُمْ هٰذَا فَسْـَٔلُوْهُمْ اِنْ كَانُوْا يَنْطِقُوْنَ ﴿٦٣﴾ فَرَجَعُوْٓا اِلٰٓى
اَنْفُسِهِمْ فَقَالُوْٓا اِنَّكُمْ اَنْتُمُ الظّٰلِمُوْنَ ﴿٦٤﴾ ثُمَّ نُكِسُوْا عَلٰى
رُءُوْسِهِمْ لَقَدْ عَلِمْتَ مَا هٰٓؤُلَآءِ يَنْطِقُوْنَ ﴿٦٥﴾ قَالَ اَفَتَعْبُدُوْنَ
مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَنْفَعُكُمْ شَيْـًٔا وَّلَا يَضُرُّكُمْ ﴿٦٦﴾ اُفٍّ
لَّكُمْ وَلِمَا تَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ اَفَلَا تَعْقِلُوْنَ ﴿٦٧﴾
قَالُوْا حَرِّقُوْهُ وَانْصُرُوْٓا اٰلِهَتَكُمْ اِنْ كُنْتُمْ فٰعِلِيْنَ ﴿٦٨﴾
قُلْنَا يٰنَارُ كُوْنِيْ بَرْدًا وَّسَلٰمًا عَلٰٓى اِبْرٰهِيْمَ ﴿٦٩﴾ وَاَرَادُوْا
بِهٖ كَيْدًا فَجَعَلْنٰهُمُ الْاَخْسَرِيْنَ ﴿٧٠﴾ وَنَجَّيْنٰهُ وَلُوْطًا
اِلَى الْاَرْضِ الَّتِيْ بٰرَكْنَا فِيْهَا لِلْعٰلَمِيْنَ ﴿٧١﴾ وَوَهَبْنَا لَهٗٓ
اِسْحٰقَ وَيَعْقُوْبَ نَافِلَةً وَكُلًّا جَعَلْنَا صٰلِحِيْنَ ﴿٧٢﴾

منزل ٤

58. ఆ పిదప విగ్రహములను ముక్కలు ముక్కలుగ పగులఁగొట్టెను. కాని వారి పెద్ద విగ్రహమును వారు దాని యొద్దకు తిరిగి వచ్చుటకై వదలి పెట్టెను. 59. "ఎవఁడు మా దేవతలను ఇట్లు చేసెనో వాఁడు చాల అన్యాయమైన పని చేసెను" అని వారు పలుక సాగిరి. 60. "ఇబ్రాహీము అను యువకుఁడు విగ్రహములను నిందించుట మేము విని యున్నారము" అని వారిలో కొందఱు పలికిరి. 61. ప్రజలు చూచుటకై అందఱి యెదుటకు "అతని దీసికొని రండు" అని వారు పలికిరి. 62. "ఓ ఇబ్రాహీము! మా దేవతలకు ఈ పని చేసినది నీవేనా" అని వారు పలికిరి. "అట్లు కాదు. వీనిలోని ఈ పెద్ద విగ్రహ మట్లు చేసెను. కావున విగ్రహములు మాటలాడ గలిగినచో వాని నడుగుఁడు" అని ఇబ్రాహీము పలికెను. 64. పిమ్మట వారు తమ యాత్మలలో నాలోచించికొని (ఒకరితో నొకరు) నిశ్చయముగ మీరే అన్యాయస్థులుగ నున్నారు అనివారు పలికిరి. 65. ఆ పిదప వారు తమ తలలు వంచికొని "ఇవి పలుకఁజాలవు అను విషయము నీకు బాగుగఁ దెలియును "అని పలికిరి. 66. మీరు దేవుని వదలి. కొంచెమైనను మీకు లాభము గాని నష్టము గాని చేయఁజాలని దైవములను పూజింతురా? 67. మీకును, దేవుని వదలి మీరు పూజించు మీ దైవములకును ధిక్కారము. ఏమి మీరు ఇదియును గ్రహింప లేరా! అని ఇబ్రాహీము పలికెను. 68. "మీరు దైవములకు తోడుపడి ఏదైన చేయవలెనని యున్నచో ఆతనిని అగ్నిలో కాల్చివేయుఁడు" అని వారు పలుక సాగిరి. 69. "ఓ అగ్నీ! నీవు ఇబ్రాహీము కొఱకు చల్లపడుము. హాని లేని దానివి అగుము" అని మేము ఆజ్ఞాపించితిమి. 70. వారు ఇబ్రాహీమునకు కీడు చేయఁదలఁచిరి. కావున మేము వారినే నష్టములో పడవేసితిమి. 71. మేము జనుల కొఱకు శుభముల నుంచి నట్టి దేశమునకు ఇబ్రాహీమును లూతును పంపి రక్షించితిమి. 72. ఇబ్రాహీమునకు ఇస్హాఖు అను పుత్రుని నొసంగితిమి. మఱియు మనుమఁడగు యాఖూబును నొసంగితిమి. అందఱిని సన్మార్గ వర్తనులఁ జేసితిమి.

73. వ-జతల్నా-హుమ్-అ-ఇమ్మ-తన్-యహ్-దూన-బి-
అమ్రినా-వ-ఔ-హైనా-ఇలైహిమ్-ఫిత్-లల్-ఖైరాతి-వ-
ఇఖా-మస్-సేలాతి-వ-ఈతా-అజ్-జకాతి-వ-కానూ-లనా-
ఆబిదీన్. 74. వ-లూతన్-ఆతైనాహు-హుక్మన్-వ-ఇల్మన్-
వ-నజ్-జైనాహు-మినల్-ఖర్-యతిల్-లతీ-కానత్-తత్-
మలుల్-ఖబా-ఇస. ఇన్నహుమ్. కానూ-ఖౌమ-సౌఇన్-
ఫాసిఖీన్. 75. వ-అద్-ఖల్నాహు-ఫీ-రహ్-మతినా.
ఇన్నహూ-మినస్-సాలిహీన్. 76. వ-నూహన్-ఇజ్-నాదా-
మిన్-ఖబ్లు-ఫస్-తజబ్నా-లహూ-ఫ-నజ్-జైనాహు-వ-
అహ్-లహూ-మినల్-కర్బిల్-అజీమ్. 77. వ-నసర్నాహు-
మినల్-ఖౌమిల్-లజీన-కజ్-జబూ-బి-ఆయాతినా. ఇన్న-
హుమ్-కానూ-ఖౌమ-సౌఇన్-ఫ-అగ్-రఖ్నా-హుమ్-అజ్-
మఈన్. 78. వ-దావూద-వ-సులైమాన-ఇజ్-యహ్-
కుమాని-ఫిల్-హర్సి-ఇజ్-నఫషత్-ఫీహి-గనముల్-ఖౌమి-
వ-కున్నా-లి-హుక్. మిహిమ్-షాహి-దీన్. 79. ఫ-ఫహ్-
హమ్-నాహా-సులై-మాన-వకుల్లన్-ఆతైనా-హుక్-మన్-వ-
ఇల్మన్-వ-సఖ్-ఖర్నా-మఅ-దావూదల్-జిబాల-యుసబ్-
బిహ్న-వత్-తైర. వ-కున్నా-ఫాఇలీన్. 80. వ-
అల్లమ్నాహు-సన్అత-లబూ-సిల్-లకుమ్-లి-తుహ్-
సినకుమ్-మిమ్-బాసికుమ్-ఫ-హల్-అన్-తుమ్-
షాకిరూన్. 81. వలి-సులైమానర్-రీహ-ఆసి-ఫతన్-తజ్రీ-
బి-అమ్-రిహీ-ఇలల్-అర్జిల్-లతీ-బారక్నా-ఫీహా. వ-
కున్నా-బి-కుల్లి-షైఇన్-ఆలి-మీన్.

اقترب للناس ١٧ ٣٢٩ الأنبيآء ٢١

وَجَعَلْنٰهُمْ اَئِمَّةً يَّهْدُوْنَ بِاَمْرِنَا وَاَوْحَيْنَآ اِلَيْهِمْ فِعْلَ
الْخَيْرٰتِ وَاِقَامَ الصَّلٰوةِ وَاِيْتَآءَ الزَّكٰوةِ ۚ وَكَانُوْا لَنَا عٰبِدِيْنَ ۝٧٣
وَلُوْطًا اٰتَيْنٰهُ حُكْمًا وَّعِلْمًا وَّنَجَّيْنٰهُ مِنَ الْقَرْيَةِ الَّتِيْ
كَانَتْ تَّعْمَلُ الْخَبٰٓئِثَ ۭ اِنَّهُمْ كَانُوْا قَوْمَ سَوْءٍ فٰسِقِيْنَ ۝٧٤
وَاَدْخَلْنٰهُ فِيْ رَحْمَتِنَا ۭ اِنَّهٗ مِنَ الصّٰلِحِيْنَ ۝٧٥ وَنُوْحًا
اِذْ نَادٰى مِنْ قَبْلُ فَاسْتَجَبْنَا لَهٗ فَنَجَّيْنٰهُ وَاَهْلَهٗ مِنَ الْكَرْبِ
الْعَظِيْمِ ۝٧٦ وَنَصَرْنٰهُ مِنَ الْقَوْمِ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ۭ
اِنَّهُمْ كَانُوْا قَوْمَ سَوْءٍ فَاَغْرَقْنٰهُمْ اَجْمَعِيْنَ ۝٧٧ وَدَاوٗدَ
وَسُلَيْمٰنَ اِذْ يَحْكُمٰنِ فِي الْحَرْثِ اِذْ نَفَشَتْ فِيْهِ غَنَمُ
الْقَوْمِ ۚ وَكُنَّا لِحُكْمِهِمْ شٰهِدِيْنَ ۝٧٨ فَفَهَّمْنٰهَا سُلَيْمٰنَ ۚ
وَكُلًّا اٰتَيْنَا حُكْمًا وَّعِلْمًا ۡ وَّسَخَّرْنَا مَعَ دَاوٗدَ الْجِبَالَ
يُسَبِّحْنَ وَالطَّيْرَ ۭ وَكُنَّا فٰعِلِيْنَ ۝٧٩ وَعَلَّمْنٰهُ صَنْعَةَ
لَبُوْسٍ لَّكُمْ لِتُحْصِنَكُمْ مِّنْۢ بَاْسِكُمْ ۚ فَهَلْ اَنْتُمْ
شٰكِرُوْنَ ۝٨٠ وَلِسُلَيْمٰنَ الرِّيْحَ عَاصِفَةً تَجْرِيْ بِاَمْرِهٖٓ
اِلَى الْاَرْضِ الَّتِيْ بٰرَكْنَا فِيْهَا ۭ وَكُنَّا بِكُلِّ شَيْءٍ عٰلِمِيْنَ ۝٨١

منزل ٤

73. మేము వారిని నాయకులఁ జేసితిమి. వారు మా ఆజ్ఞననుసరించి మార్గము చూపుచుండిరి. సత్కార్యములు చేయవలెననియు నమాజు స్థిరముగ సలుపవలెననియు జకాతు దానము చేయవలెననియు వారివద్దకు మేము సందేశము పంపితిమి. వారు మమ్మే పూజించు చుండిరి. 74. మేము లూతునకు వివేకమును జ్ఞానము నొసంగితిమి. అసహ్యమైన పనులు చేయుచున్నట్టి వారి పురము నుండి మేము ఆతనిని రక్షించితిమి. నిశ్చయముగ ఆ జనులు చాల నీచులుగను మిక్కిలి అవిధేయులుగ నుండిరి. 75. మేము లూతును మా అనుగ్రహము లోనికిఁ దిసికొంటిమి. నిశ్చయముగ ఆతఁడు సన్మార్గ వర్తనులలో చేరిన వాఁడు. 76. నీవు నూహును గూర్చి పలుకుము. పూర్వము ఆతఁడు ప్రార్థించినపుడు మేము ఆతని ప్రార్థనను అంగీకరించితిమి. ఆతనిని అతనితో నున్న వారిని గొప్ప దు:ఖము నుండి రక్షించితిమి. 77. ఆతని కొఱకు, మా సూచనలను తిరస్కరించు చున్నట్టి వారికి ప్రతీకారము చేసితిమి. వారు చాల దుష్ట జనులుగ నుండిరి. కావున మేము వారి నందఱిని ముంచి వేసితిమి. 78. దావూదు సులైమానులను గూర్చి పలుకుము. వారిద్దఱు. కొందఱి మేఁకలు రాత్రిపూఁట ఒక పొలములో పడినపుడు దాని విషయమున తీర్పు చెప్పునపుడు వారి తీర్పును మేము చూచుచుంటిమి. 79. పిమ్మట మేము సులైమానునకు ఆ తీర్పు బోధపడునట్లు చేసితిమి. మేము వారిద్దఱికిని వివేకమును జ్ఞానము నొసంగితిమి. పర్వతములును పక్షులును దావూదుతోపాటు పవిత్రతను కొనియాడునట్లుగఁ జేసితిమి. మేమే సర్వము చేసితిమి. 80. యుద్ధములో మీ రక్షణకై మీ కొఱకు కవచము చేయుటను అతనికి నేర్పితిమి. కావున మీరు కృతజ్ఞత నైన చూపుదురా! 81. మేము సులైమానునకు తీవ్రమైన గాలిని వశపఱచితిమి. ఆతని ఆజ్ఞచే గాలి మేము శుభము లుంచియున్న భూమి వఱకు పోవుచుండెను. ప్రతివిషయము మాకు తెలియును.

82. వ-మినష్-షయాతీని-మయ్-యగూ-సూన-లహూ-
వ-యత్-మలూన-తమలన్-దూన-జాలిక-వ-కున్నా-
లహుమ్-హాఫిజీన్. 83. వ-అయ్యూబ-ఇజ్-నాదా-
రబ్బహూ-అన్నీ-మస్స-ని-యజ్-జుర్రు-వ-అన్త-అర్-
హముర్-రాహిమీన్. 84. ఫస్-తజబ్నా-లహూ-ఫ-కషఫ్నా-
మా-బిహీ-మిన్-జుర్రివ్-వ-ఆతైనాహు-అహ్-లహూ-వ-
మిస్-లహుమ్-మఅహుమ్-రహ్-మతమ్-మిన్-ఇన్-దినా-
వ-జిక్రా-లిల్-ఆబిదీన్. 85. వ-ఇస్మా-ఈల-వ-ఇద్రీస-
వజల్-కిఫ్లి. కుల్లుమ్-మినస్-సాబిరీన్. 86. వ-అద్-
ఖల్నా-హుమ్-ఫీ-రహ్-మతినా. ఇన్నహుమ్-మినస్-
సాలిహీన్. 87. వ-జన్-నూని-ఇజ్-జహబ-ముగా-జి-బన్-
ఫ-జన్నఅన్-లన్-నఖ్-దిర-అలైహి-ఫ-నాదా-ఫిజ్-జులు-
మాతి-అన్-లా-ఇలాహ-ఇల్లా-అన్త-సుబ్-హానక-ఇన్నీ-
కున్తు-మినజ్-జాలిమీన్. 88. ఫస్-తజబ్నా-లహూ-వ-
నజ్-జైనాహు-మినల్-గమ్మి.వ. కజా-లిక-నున్-జిల్-
మూమినీన్. 89. వ-జకరియ్యా-ఇజ్-నాదా-రబ్బహూ-
రబ్బి-లా-త-జర్నీ-ఫర్దన్-వ-అన్త-ఖైరుల్-వారిసీన్. 90.
ఫస్-తజబ్నా-లహూ-వ.వ-హబ్నా-లహూ-యహ్యా-వ-
అస్-లహ్నా-లహూ-జౌ-జహూ. ఇన్నహుమ్-కానూ-
యుసా-రి ఊన-ఫిల్-ఖైరాతి-వ-యద్-ఊననా-రగబన్-
వ-రహ్బా-వ-కానూ-లనా-ఖాషి-ఈన్.



وَمِنَ الشَّيٰطِيْنِ مَنْ يَّغُوْصُوْنَ لَهٗ وَيَعْمَلُوْنَ عَمَلًا
دُوْنَ ذٰلِكَ ۚ وَكُنَّا لَهُمْ حٰفِظِيْنَ ﴿٨٢﴾ وَاَيُّوْبَ اِذْ نَادٰى
رَبَّهٗٓ اَنِّيْ مَسَّنِيَ الضُّرُّ وَاَنْتَ اَرْحَمُ الرّٰحِمِيْنَ ﴿٨٣﴾
فَاسْتَجَبْنَا لَهٗ فَكَشَفْنَا مَا بِهٖ مِنْ ضُرٍّ وَّاٰتَيْنٰهُ اَهْلَهٗ وَ
مِثْلَهُمْ مَّعَهُمْ رَحْمَةً مِّنْ عِنْدِنَا وَذِكْرٰى لِلْعٰبِدِيْنَ ﴿٨٤﴾
وَاِسْمٰعِيْلَ وَاِدْرِيْسَ وَذَا الْكِفْلِ ۭ كُلٌّ مِّنَ الصّٰبِرِيْنَ ﴿٨٥﴾
وَاَدْخَلْنٰهُمْ فِيْ رَحْمَتِنَا ۭ اِنَّهُمْ مِّنَ الصّٰلِحِيْنَ ﴿٨٦﴾ وَ
ذَا النُّوْنِ اِذْ ذَّهَبَ مُغَاضِبًا فَظَنَّ اَنْ لَّنْ نَّقْدِرَ عَلَيْهِ
فَنَادٰى فِي الظُّلُمٰتِ اَنْ لَّآ اِلٰهَ اِلَّآ اَنْتَ سُبْحٰنَكَ ۤ
اِنِّيْ كُنْتُ مِنَ الظّٰلِمِيْنَ ﴿٨٧﴾ فَاسْتَجَبْنَا لَهٗ ۙ وَنَجَّيْنٰهُ
مِنَ الْغَمِّ ۭ وَكَذٰلِكَ نُــْۨجِي الْمُؤْمِنِيْنَ ﴿٨٨﴾ وَزَكَرِيَّآ
اِذْ نَادٰى رَبَّهٗ رَبِّ لَا تَذَرْنِيْ فَرْدًا وَّاَنْتَ خَيْرُ
الْوٰرِثِيْنَ ﴿٨٩﴾ فَاسْتَجَبْنَا لَهٗ ۡ وَوَهَبْنَا لَهٗ يَحْيٰى وَاَصْلَحْنَا
لَهٗ زَوْجَهٗ ۭ اِنَّهُمْ كَانُوْا يُسٰرِعُوْنَ فِي الْخَيْرٰتِ وَ
يَدْعُوْنَنَا رَغَبًا وَّرَهَبًا ۭ وَكَانُوْا لَنَا خٰشِعِيْنَ ﴿٩٠﴾

منزل ٤

82. సైతానులను ఆతనికి వశపఱచితిమి. వారు ఆతని కొఱకు మునుఁగుచుండిరి. అది కాక వేఱుపనులు కూడ చేయుచుండిరి. మేము వారికి కాపుదలుగ నుంటిమి. 83, 84. అయ్యూబును గూర్చి తెలుపుము. ఆతఁడు "నాకు కష్టము కలిగినది. అందఱు దయాళువుల కంటె నీవు హెచ్చుగ దయగలవాఁడవు" అని తన ప్రభువును వేఁడినపుడు మేము ఆతని మొఱ నంగీకరించి ఆతని కష్టములను తొలఁగించితిమి. భక్తుల బోధనార్థము మా అనుగ్రహముచే ఆతని ఇంటి వారిని మఱియు వారి వంటి వారిని ఆతనికి నొసంగితిమి. 85. ఇస్మాయీలు, ఇద్రీసు, జుల్‌కిఫ్లి అను వారినిఁ గూర్చి తెలుపుము. వీరందఱును స్థిరముగ నుండు వారలలో చేరిన వారలు. 86. వీరిని మా అనుగ్రహములోనికి తీసికొంటిమి. నిశ్చయముగ వీరందఱు సత్ప్రవర్తకులలో చేరినవారు. 87. చేఁప వానిఁ గూర్చి పలుకుము. ఆతఁడు కోపపడి వెళ్లి పోయెను. మేము ఆతనిని పట్టుకొనలేమని ఆతఁడు తలఁచెను. పిమ్మట అంధకారములలో నీవు తప్ప వేఱు దేవుఁడు లేఁడు. నీవు పరమ పవిత్రుఁడవు. నిశ్చయముగ నేను తప్పిదము చేసిన వాఁడను" అని మొఱపెట్టుకొనెను. 88. కావున మేము ఆతని మొఱ నంగీకరించితిమి. ఆతనిని దుఃఖము నుండి రక్షించితిమి. ఇటులే విశ్వసించిన వారిని రక్షింతుము. 89. జకరియ్యాను గూర్చి పలుకుము. ఆతఁడు "ఓ నా ప్రభువా! నన్ను ఒంటరిగ వదలకుము. నీవే శ్రేష్ఠమైన వారసుఁడవు" అని తన ప్రభువును వేఁడుకొనెను. 90. కావున మేము ఆతని మొఱ నంగీకరించితిమి. ఆతనికి యహ్యా నొసంగితిమి. ఆతని కొఱకు ఆతని భార్యను స్వస్థపఱచితిమి. వారందఱు సత్కార్యముల కొఱకు పరుగిడు చుండిరి. వారు మమ్ము ఆశ తోను భయము తోను ప్రార్థించు చుండిరి. మా యందు భక్తి గలిగి యుండిరి.

91. వల్లతీ-అహ్-సనత్-ఫర జహా-ఫ-నఫఖ్నా-ఫీహా-మిర్-రూహినా-వ-జఅల్నా హా-వబ్-నహా-ఆయతల్-లిల్-ఆలమీన్. 92. ఇన్న-హాజిహీ-ఉమ్మ-తుకుమ్-ఉమ్మతన్-వాహిదతన్-వ-అన-రబ్బుకుమ్-ఫఅ్-బుదూని. 93. వ-తఖత్తఊ-అమ్-రహుమ్-బైన-హుమ్. కుల్లున్-ఇలైనా-రాజిఊన్. 94. ఫమయ్-యఅ్-మల్-మినస్-సాలి-హాతి-వ-హువ-మూ-మినున్-ఫలా-కుఫ్రాన-లి-సఅ్-యిహీ-వ-ఇన్నా-లహూ-కాతి-బూన్. 95. వ-హరామున్-అలా-ఖర్యతిన్-అహ్-లక్నాహా-అన్నహుమ్-లా-యర్-జిఊన్. 96. హత్తా-ఇజా-ఫుతి-హత్-యాజూజు-వ-మా-జూజు-వహుమ్-మిన్-కుల్లి-హదబిన్-యన్-సిలూన్. 97. వఖ్-తరబల్-వఅ్దుల్-హఖ్ఖు-ఫ-ఇజా-హియ-షాఖి-సతున్-అబ్-సారుల్-లజీన-కఫరూ యా-వైలనా-ఖద్-కున్నా-ఫీ-గఫ్ల-తిన్-మిన్-హాజా-బల్-కున్నా-జాలి- మీన్. 98. ఇన్న కుమ్-వమా-తఅ్-బుదూన-మిన్-దూనిల్లాహి-హసబు-జహన్నమ. అన్తుమ్-లహా-వారిదూన్. 99. లౌ-కాన-హా-ఉలాఇ-ఆలి-హతమ్-మా-వరదూహా. వ-కుల్లున్-ఫీహా-ఖాలి-దూన్. 100. లహుమ్-ఫీహా-జఫీరున్-వహుమ్-ఫీహా-లా-యస్-మఊన్. 101. ఇన్నల్-లజీన-సబఖత్-లహుమ్-మిన్నల్-హుస్నా-ఉలాఇక-అన్హా-ముబ్-అదూన్. 102. లా-యసమ-ఊన-హసీసహా-వహుమ్-ఫీ-మష్-తహత్-అన్-ఫుసుహుమ్-ఖాలి-దూన్.

اقترب للناس ١٧ ٣٣١ الانبيآء ٢١

وَالَّتِيْٓ اَحْصَنَتْ فَرْجَهَا فَنَفَخْنَا فِيْهَا مِنْ رُّوْحِنَا وَ
جَعَلْنٰهَا وَابْنَهَآ اٰيَةً لِّلْعٰلَمِيْنَ ﴿٩١﴾ اِنَّ هٰذِهٖٓ اُمَّتُكُمْ
اُمَّةً وَّاحِدَةً ۖ وَّاَنَا رَبُّكُمْ فَاعْبُدُوْنِ ﴿٩٢﴾ وَتَقَطَّعُوْٓا اَمْرَهُمْ
بَيْنَهُمْ ۭ كُلٌّ اِلَيْنَا رٰجِعُوْنَ ﴿٩٣﴾ فَمَنْ يَّعْمَلْ مِنَ الصّٰلِحٰتِ
وَهُوَ مُؤْمِنٌ فَلَا كُفْرَانَ لِسَعْيِهٖ ۚ وَاِنَّا لَهٗ كٰتِبُوْنَ ﴿٩٤﴾ وَ
حَرٰمٌ عَلٰي قَرْيَةٍ اَهْلَكْنٰهَآ اَنَّهُمْ لَا يَرْجِعُوْنَ ﴿٩٥﴾ حَتّٰٓي اِذَا
فُتِحَتْ يَاْجُوْجُ وَمَاْجُوْجُ وَهُمْ مِّنْ كُلِّ حَدَبٍ يَّنْسِلُوْنَ ﴿٩٦﴾
وَاقْتَرَبَ الْوَعْدُ الْحَقُّ فَاِذَا هِىَ شَاخِصَةٌ اَبْصَارُ الَّذِيْنَ
كَفَرُوْا ۭ يٰوَيْلَنَا قَدْ كُنَّا فِيْ غَفْلَةٍ مِّنْ هٰذَا بَلْ
كُنَّا ظٰلِمِيْنَ ﴿٩٧﴾ اِنَّكُمْ وَمَا تَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ
حَصَبُ جَهَنَّمَ ۭ اَنْتُمْ لَهَا وٰرِدُوْنَ ﴿٩٨﴾ لَوْ كَانَ هٰٓؤُلَاۗءِ
اٰلِهَةً مَّا وَرَدُوْهَا ۭ وَكُلٌّ فِيْهَا خٰلِدُوْنَ ﴿٩٩﴾ لَهُمْ فِيْهَا
زَفِيْرٌ وَّهُمْ فِيْهَا لَا يَسْمَعُوْنَ ﴿١٠٠﴾ اِنَّ الَّذِيْنَ سَبَقَتْ
لَهُمْ مِّنَّا الْحُسْنٰٓى ۙ اُولٰۗىِٕكَ عَنْهَا مُبْعَدُوْنَ ﴿١٠١﴾ لَا يَسْمَعُوْنَ
حَسِيْسَهَا ۚ وَهُمْ فِيْ مَا اشْتَهَتْ اَنْفُسُهُمْ خٰلِدُوْنَ ﴿١٠٢﴾

منزل ٤

91. తన మానమును రక్షించికొని యున్నట్టి యామెను గూర్చి పలుకుము. పిదప మేము ఆమెయందు మా యాత్మను వేసితిమి. ఆమెను, ఆమె పుత్రుని, లోకము వారి కొఱకు సూచనగఁ జేసితిమి. 92. నిశ్చయముగ వీరందఱును మీ మతస్థులు. అందఱిది ఒకే మతము. నేను మీకు ప్రభువును. కావున మీరు నన్ను ఆరాధింపుఁడు. 93. జనులు తమ మతములో తెగలు తెగలుగ చీలిపోయిరి. అందఱును మా వద్దకే మరలి రావలసి యున్నది. 94. కావున ఎవఁడు విశ్వాసియై సత్కార్యములు చేయునో వాని కృషి వృథ కానేరదు. మేము దానిని వ్రాసి యుంచెదము. 95, 96. యాజూజు మాజూజులకున్న అడ్డు తొలఁగింపఁబడి వారు ప్రతి మిట్టనుండి బయలుదేఱుచు వచ్చునంత వఱకు మేము నాశము చేసినట్టి పురములవారు తిరిగి వచ్చుటకు సాధ్యము కాదు. 97. సత్యమైన వాగ్దానము సమీపించి నపుడు తిరస్కరించిన వారి కన్నులు పైకి నెగసి "మాపాడు గాను! మేము దీని విషయమున అజాగ్రత్తపడి యుంటిమి. కాదు కాదు! మేము పాపత్ములముగ నుంటిమి" (అని పలుకుదురు.) 98. ఓ అవిశ్వాసులారా! తప్పక మీరును, దేవుని వదలి మీరు పూజించు చున్నవియు నరకమునకు ఇంధనములు కాఁగలరు. మీరందఱును అందు ప్రవేశింతురు. 99. ఇవి (విగ్రహములు) దైవములే అయియుండినచో అందు ప్రవేశించి యుండవు. అందఱును అందు శాశ్వతముగ నుందురు. 100. అందు వారు కేకలు వేయుదురు. మఱియు అందు వారేమియు వినరు. 101. పూర్వమే ఎవరి కొఱకు మావద్ద మేలు విధింపఁబడి యుండెనో వారు నరకమునుండి దూరముగ నుందురు. 102. వారు దాని చప్పుడు అయినను వినరు. వారు శాశ్వతముగ తమ యాత్మల కోరికల ననుభవించు చుందురు.

103. లా-యహ్-జేను-హుముల్-ఫజే-ఉల్-అక్బరు-వ-
తత-లఖ్ ఖా-హుముల్-మలాఇ-కతు-హాజా-యౌము-
కుముల్-లజీ-కున్తుమ్-తూ-అదూన్. 104. యౌమ-నత్-
విస్-సమాఅ-కతేయ్యిస్-సిజిల్లి-లిల్-కుతుబి. కమా-
బదానా-అవ్వల-ఖల్-ఖిన్-మఈ-దుహూ. వత్-దన్-
అలైనా. ఇన్నా-కున్నా-ఫాఇ-లీన్. 105. వల-ఖద్-కతబ్నా-
ఫిజ్-జబూరి-మిమ్-బత్-దిజ్-జిక్రి-అన్నల్-అర్జ-
యరిసుహా-ఇబా-దియస్-సాలి-హూన్. 106. ఇన్న-ఫీ-
హాజా-ల-బలా-గల్-లి-ఖౌమిన్-అబి-దీన్. 107. వమా-
అర్-సల్నాక-ఇల్లా-రహ్-మతల్-లిల్-ఆలమీన్. 108.
ఖుల్-ఇన్నమా-యూహా-ఇలయ్యా-అన్నమా-ఇలాహుకుమ్-
ఇలా-హున్-వాహి-దున్-ఫ-హల్-అన్ తుమ్-ముస్-
లిమూన్. 109. ఫ-ఇన్-తవల్లౌ-ఫ-ఖుల్-ఆజన్-
తుకుమ్-అలా-సవాఇన్-వ-ఇన్-అద్రీ-అ-ఖరీ-బున్-
అమ్-బఈ-దుమ్-మా-తూ-అదూన్. 110. ఇన్నహూ-
యత్-లముల్-జహ్ర-మినల్-ఖౌలి-వయత్-లము-మా-
తక్-తుమూన్. 111. వ-ఇన్-అద్రీ-ల-అల్లహూ-ఫిత్-
నతుల్-లకుమ్-వ-మతా-ఉన్-ఇలా-హీన్. 112. ఖాల-
రబ్-బిహ్-కుమ్-బిల్-హఖ్ఖి-వ-రబ్బునర్-రహ్మా-నుల్-
ముస్-తఆను. అలా-మా-తసి-ఫూన్.

**సూరతుల్ హజ్, మదనీ, రుకూ-10, ఆయతె-78**

బిస్మిల్లా - హిర్రహ్మా - నిర్రహీమ్.

1. యాఅయ్యు-హన్నా-సుత్-తఖూ-రబ్బకుమ్-ఇన్న-జల్-
జల-తస్-సాఅతి-షై-ఉన్-అజీమ్.

اقترب للناس ١٧ ٣٣٢ الحج ٢٢

لَا يَحْزُنُهُمُ الْفَزَعُ الْأَكْبَرُ وَتَتَلَقّٰهُمُ الْمَلٰٓئِكَةُ هٰذَا يَوْمُكُمُ
الَّذِي كُنْتُمْ تُوعَدُونَ ﴿١٠٣﴾ يَوْمَ نَطْوِي السَّمَآءَ كَطَيِّ السِّجِلِّ
لِلْكُتُبِ كَمَا بَدَأْنَآ أَوَّلَ خَلْقٍ نُّعِيدُهُ وَعْدًا عَلَيْنَا إِنَّا كُنَّا
فٰعِلِينَ ﴿١٠٤﴾ وَلَقَدْ كَتَبْنَا فِي الزَّبُورِ مِنْ بَعْدِ الذِّكْرِ أَنَّ
الْأَرْضَ يَرِثُهَا عِبَادِيَ الصّٰلِحُونَ ﴿١٠٥﴾ إِنَّ فِي هٰذَا لَبَلٰغًا
لِّقَوْمٍ عٰبِدِينَ ﴿١٠٦﴾ وَمَآ أَرْسَلْنٰكَ إِلَّا رَحْمَةً لِّلْعٰلَمِينَ ﴿١٠٧﴾
قُلْ إِنَّمَا يُوحٰىٓ إِلَيَّ أَنَّمَآ إِلٰهُكُمْ إِلٰهٌ وّٰحِدٌ فَهَلْ أَنْتُمْ
مُّسْلِمُونَ ﴿١٠٨﴾ فَإِنْ تَوَلَّوْا فَقُلْ ءَاذَنْتُكُمْ عَلٰى سَوَآءٍ وَإِنْ أَدْرِيٓ
أَقَرِيبٌ أَمْ بَعِيدٌ مَّا تُوعَدُونَ ﴿١٠٩﴾ إِنَّهُ يَعْلَمُ الْجَهْرَ مِنَ
الْقَوْلِ وَيَعْلَمُ مَا تَكْتُمُونَ ﴿١١٠﴾ وَإِنْ أَدْرِي لَعَلَّهُ فِتْنَةٌ لَّكُمْ
وَمَتٰعٌ إِلٰى حِينٍ ﴿١١١﴾ قٰلَ رَبِّ احْكُمْ بِالْحَقِّ وَرَبُّنَا
الرَّحْمٰنُ الْمُسْتَعَانُ عَلٰى مَا تَصِفُونَ ﴿١١٢﴾

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
يٰٓأَيُّهَا النَّاسُ اتَّقُوا رَبَّكُمْ إِنَّ زَلْزَلَةَ السَّاعَةِ شَيْءٌ عَظِيمٌ ﴿١﴾

منزل ٤

103. ఆ గొప్ప భయము నందు వారికి చింత యుండదు. దేవదూతలు వారికి స్వాగత మొసంగుచు ఇదే మీకు వాగ్దానము చేయఁబడి యుండిన దినము. అని పలుకుదురు. 104. లిఖింపఁబడిన కాగితములు చుట్టునట్లు మేము ఆ దినమున ఆకాశములను చుట్టి వేయుదుము. ఎట్లు మేము మొదటిసారి సృష్టించితిమో అటులే మరల దానిని చేయుదుము. ఇది మేము చేసియున్న వాగ్దానము. తప్పక దానిని పూర్తి చేయుదుము. 105. "సత్ప్రవర్తకులగు నాభక్తులు భూమికి వారసులగుదురు" అని దైవ విధి గ్రంథములో వ్రాసిన పిదప గ్రంథములలో వ్రాసి యున్నారము. 106. నిశ్చయముగ ఇది (ఖురాను) భక్తి పరులగు జనులకు కార్యసిద్ధి గలిగించును. 107. మేము నిన్ను సర్వజనుల కొఱకు దయగఁజేసి పంపియున్నారము. 108. "మీ పూజ్యుఁడగు దేవుఁడు ఒక్కఁడే అని నాయొద్దకు దేవుని సందేశము వచ్చినది. ఇఁకనైన మీరు విధేయులగుదురా! అని ఓ ప్రవక్త! పలుకుము. 109. వారు తిరస్కరించినచో "నేను మీకు స్పష్టముగ తెలియఁజేసితిని. మీకు వాగ్దానము చేయఁబడి యున్న శిక్ష సమీపముననే రానున్నదో లేదా దూరముగనే రానున్నదో నాకు తెలియదు. 110. ఆ ప్రభువు మీరు వెల్లడించునదియు దాఁచునదియు బాగుగ నెఱుంగును. 111. (శిక్షకు) ఆలస్యమగుట మీకు పరీక్ష గలిగి కొంత కాలము వఱకు లాభము కలిగించుటకు కాఁబోలు. నాకు తెలియదు' అని (అవిశ్వాసులతో) పలుకుము. 112. "ఓ నా ప్రభువా! న్యాయముగ తీర్పు చేయుము. మా ప్రభువు అమిత దయాళువు (రహ్మాను). (ఓ అవిశ్వాసులారా)! మీరు పలుకు విషయములను గూర్చి అతని సహాయమే కోరఁబడు చున్నది" అని ప్రవక్త పలికెను.

సూరతుల్ హజ్ 22 (కాబాయాత్ర) మదనీ 78 వాక్యములు

అమిత దయాళువును ప్రేమించువాఁడు నగు అల్లాః పేర.

ఇందు కాబాయాత్రకు సంబంధించిన ధర్మములు గలవు గాన దీనికి సూరతుల్ హజ్ అని పేరు గలిగెను. 1. ఓ జనులారా! మీరు మీ ప్రభువునకు భయపడుఁడు. నిశ్చయముగ ప్రళయ కాలము నందలి భూకంపము చాల గొప్ప విషయము.

2. యౌమ-తరౌ-నహా-తజ్-హలు-కుల్లు-ముర్-జి-తేతిన్-
తేమ్మా-అర్-జతేత్-వ-తజడే-కుల్లు-జేతి-హేమ్‌లిన్-
హేమ్-లహా-వ-త-రన్నాన-సుకారా-వమా-హుమ్-బి-
సుకారా-వ-లాకిన్న-తేజా-బల్లాహి-షదీద్. 3. వ-మినన్-
నాసి-మన్-యుజా-దిలు-ఫిల్లాహి-బి-గైరి-ఇల్-మిన్-వ-
యత్-తబిడే. కుల్ల-షైతా-నిమ్-మరీద్. 4. కుతిబ-తేలైహి-
అన్నహూ-మన్-త-వల్లాహు-ఫ-అన్న హూ-యుజి-ల్లుహూ-
వ-యహీదీహి-ఇలా-తేజా-బిస్-సఈర్. 5. యా-అయ్యు-
హన్నాసు-ఇన్-కున్-తుమ్-ఫీ-రైబిమ్-మినల్-బత్‌సి-ఫ-
ఇన్నా-ఖలఖ్ నాకుమ్-మిన్-తురా-బిన్-సుమ్మ-మిన్-
నుత్-పతిన్-సుమ్మ-మిన్-తేల-ఖతిన్-సుమ్మ-మిమ్-
ముజ్-గతిమ్-ము-ఖల్ల-ఖతిన్-వ-గైరి-ముఖల్ల-ఖతిన్-
లి-నుబయ్యిన-లకుమ్-వ-ను-ఖిర్రు-ఫిల్-అర్-హామి-
మా-నషాఉ-ఇలా-అజలిమ్-ముసమ్మన్-సుమ్మ-నుఖ్-రి-
జుకుమ్-తిఫ్-లన్-సుమ్మ-లి-తబ్-లుగూ-అషుద్ధ-కుమ్-
వ-మిన్-కుమ్-మిన్-యుత-వఫ్ఫా-వ-మిన్-కుమ్-మన్-
యురద్దు-ఇలా-అర్-జేలిల్-ఉమురి-లి-కైలా-యతే-లమ-
మిమ్-బత్‌ది-ఇల్-మిన్-షైఅన్-వ-తరల్-అర్జ-
హామిద-తన్-ఫ-ఇజా-అన్‌జేల్నా-తేలైహల్-మా-అహ్-
తజ్‌జత్-వ-రబత్-వ-అమ్‌బతత్-మిన్-కుల్లి-జౌజిమ్-
బహీజ్. 6. జేలిక-బి-అన్నల్లాహ-హువల్-హఖ్ఖు-వ-
అన్నహూ-యుహ్-ఇల్-మౌతా-వ-అన్నహూ-తేలా-కుల్లి-
షైఇన్-ఖదీర్.

اقترب للناس ١٧ ٣٣٣ الحج ٢٢

يوم ترونها تذهل كل مرضعة عما ارضعت
وتضع كل ذات حمل حملها وترى الناس سكرى
وما هم بسكرى ولكن عذاب الله شديد ۝٢ ومن
الناس من يجادل في الله بغير علم ويتبع كل
شيطن مريد ۝٣ كتب عليه انه من تولاه فانه يضله
ويهديه الى عذاب السعير ۝٤ يايها الناس ان كنتم
في ريب من البعث فانا خلقنكم من تراب ثم من
نطفة ثم من علقة ثم من مضغة مخلقة وغير
مخلقة لنبين لكم ونقر في الارحام ما نشاء الى
اجل مسمى ثم نخرجكم طفلا ثم لتبلغوا اشدكم
ومنكم من يتوفى ومنكم من يرد الى ارذل العمر
لكيلا يعلم من بعد علم شيئا وترى الارض
هامدة فاذا انزلنا عليها الماء اهتزت وربت
وانبتت من كل زوج بهيج ۝٥ ذلك بان الله
هو الحق وانه يحي الموتى وانه على كل شيء قدير ۝٦

منزل ٤

2. మీరు ఆ దినమును చూచునప్పుడు ప్రతి పాలిచ్చు స్త్రీ తన చంటి బిడ్డను మరచి పోవును. ప్రతి గర్భిణికి
గర్భము జారిపడును. ప్రజలు మత్తులుగ కనబడుదురు (వాస్తవముగ) వారు మత్తులో నుండరు. కాని దేవుని శిక్ష
చాలకఠినమైనది. 3. కొందఱు జనులు జ్ఞానము లేకుండ దేవుని విషయమున వాదు లాడువారు గలరు. వారు
దుష్టుఁడగు ప్రతి సైతానును వెంబడింతురు. 4. ఎవఁడు ఆ సైతానును వెంబడించునో సైతాను వానిని సన్మార్గ
భ్రష్టునిఁగఁజేయును. నరక బాధలకు త్రోవ చూపును అని ఆ సైతాను విషయము వ్రాయఁబడి యున్నది. 5. ఓ
జనులారా! మరల సజీవులగుటఁ గూర్చి మీకు సందేహమున్నచో (యోచింపుఁడు). మేము మిమ్ము మట్టితోఁ జేసితిమి.
ఆ పిదప వీర్య బిందువుతోను, ఆ తరువాత చిక్కని నెత్తురుతోను అటుపిమ్మట రూపము దాల్చినట్టియు లేనట్టియు
మాంసపు కండతోను జేసితిమి. మీకు వివరముగ తెలుపుటకు (అట్లు చేసితిమి). మేము కోరిన దానిని నియమిత
కాలము వఱకు గర్భములలో ఉంచుచున్నాము. ఆ తరువాత మిమ్ము శిశువులఁగఁజేసి పుట్టించు చున్నారము.
పిదప మీరు మంచి యౌవనము పొందుటకు మిమ్ము వదలు చున్నారము. మీలో కొందఱు చనిపోవువారును
గలరు. మఱి కొందఱు గ్రహించిన పిదప ఎద్దియు గ్రహింపకుండుటకై చాల అధమమైన వయస్సు నొందువారును
గలరు. నీవు, భూమి యెండి పాడుపడి యుండునదిగ చూచెదవు. పిదప మేము దానిపై నీరు కురియింపఁగనే అది
మొలచుచున్నది. ఉబుకుచున్నది. సుందరములైన అన్ని విధములైన మొలకల నుత్పత్తి చేయుచున్నది. 6. ఇవన్నియు
దేవుఁడు తన అస్తిత్వమున పరిపూర్ణుఁడు అగుటవలనను అతఁడే, చచ్చిన వారిని సజీవులఁగ చేయువాఁడగుట
వలనను అతఁడే సర్వము చేయుటకు శక్తి గలవాఁడగుట వలనను (సంభవించెను.)

7. వ-అన్నస్-సాతేత-ఆతి-యతుల్-లా-రైబ-ఫీహా-వ-
అన్నల్లాహ-యబ్-తేసు-మన్-ఫిల్-ఖుబూర్. 8. వ-
మినన్-నాసి-మన్-యుజా-దిలు-ఫిల్లాహి-బి-గైరి-ఇల్-
మిన్-వలా-హుదన్-వలా-కితా-బిమ్-మునీర్. 9. సానియ-
ఇతే-ఫిహీ-లి-యుజిల్ల-తేన్-సబీ-లిల్లాహి-లహూ-ఫిద్-
దున్యా-ఖిజ్-యున్-వ-నుజీ-ఖుహూ-యౌమల్-ఖియా-
మతి-తేజాబల్-హరీఖ్. 10. జాలిక-బిమా-ఖద్ద-మత్-
యదాక-వ-అన్నల్లాహ-లైస-బి-జల్లా-మిల్-లిల్-తేబీద్.
11. వ-మినన్-నాసి-మన్-యతే-బుదుల్లాహ-తలా-హేర్-
ఫిన్. ఫ-ఇన్-అసా-బహూ-ఖై-రునిత్-మ-అన్న-బిహీ-వ-
ఇన్-అసా-బత్హు-ఫిత్-నతునిన్-ఖలబ-తేలా-వజ్-హిహీ-
ఖసి-రద్-దున్యా-వల్-ఆఖిరత. జాలిక-హువల్-
ఖుస్రానుల్-ముబీన్. 12. యద్-ఊ-మిన్-దూనిల్లాహి-
మాలా-య-జుర్రుహూ-వమా-లాయన్-ప-ఉహూ. జాలిక-
హువజ్-జలాలుల్-బఈద్. 13. యద్ఊ-లమన్-
జర్రుహూ-అఖ్రబు-మిన్-నఫ్-ఇహి ల-బీసల్-మౌలా-వ-
ల-బీసల్-తేషీర్. 14. ఇన్నల్లాహ-యుద్-ఖిలుల్-లజీన-
ఆమనూ-వ-తేమి-లుస్-సాలిహేతి-జన్నాతిన్-తజ్రీ-మిన్-
తహ్-తిహల్-అన్-హారు. ఇన్నల్లాహ-యఫ్-తేలు-మా-
యురీద్. 15. మన్-కాన-యజున్ను-అల్-లన్-యన్-సుర-
హుల్లాహు-ఫిద్-దున్యా-వల్-ఆఖిరతి-ఫల్-యమ్-దుద్-
బిసబబిన్-ఇలస్-సమాఇ-సుమ్మల్-యఖ్తేల్-ఫల్-
యన్జుర్ హల్-యుజ్-హిబన్న-కైదుహూ-మా-యగీజ్.



وَّاَنَّ السَّاعَةَ اٰتِيَةٌ لَّا رَيْبَ فِيْهَا ۙ وَاَنَّ اللّٰهَ يَبْعَثُ مَنْ
فِى الْقُبُوْرِ ﴿٧﴾ وَمِنَ النَّاسِ مَنْ يُّجَادِلُ فِى اللّٰهِ بِغَيْرِ عِلْمٍ
وَّلَا هُدًى وَّلَا كِتٰبٍ مُّنِيْرٍ ﴿٨﴾ ثَانِىَ عِطْفِهٖ لِيُضِلَّ عَنْ
سَبِيْلِ اللّٰهِ ؕ لَهٗ فِى الدُّنْيَا خِزْىٌ وَّنُذِيْقُهٗ يَوْمَ الْقِيٰمَةِ
عَذَابَ الْحَرِيْقِ ﴿٩﴾ ذٰلِكَ بِمَا قَدَّمَتْ يَدٰكَ وَاَنَّ اللّٰهَ لَيْسَ
بِظَلَّامٍ لِّلْعَبِيْدِ ﴿١٠﴾ وَمِنَ النَّاسِ مَنْ يَّعْبُدُ اللّٰهَ عَلٰى حَرْفٍ ۚ ع
فَاِنْ اَصَابَهٗ خَيْرُ اطْمَاَنَّ بِهٖ ۚ وَاِنْ اَصَابَتْهُ فِتْنَةُ انْقَلَبَ عَلٰى
وَجْهِهٖ ۚ خَسِرَ الدُّنْيَا وَالْاٰخِرَةَ ؕ ذٰلِكَ هُوَ الْخُسْرَانُ الْمُبِيْنُ ﴿١١﴾
يَدْعُوْا مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَضُرُّهٗ وَمَا لَا يَنْفَعُهٗ ؕ ذٰلِكَ هُوَ
الضَّلٰلُ الْبَعِيْدُ ﴿١٢﴾ يَدْعُوْا لَمَنْ ضَرُّهٗۤ اَقْرَبُ مِنْ نَّفْعِهٖ ؕ
لَبِئْسَ الْمَوْلٰى وَلَبِئْسَ الْعَشِيْرُ ﴿١٣﴾ اِنَّ اللّٰهَ يُدْخِلُ الَّذِيْنَ
اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ جَنّٰتٍ تَجْرِىْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ؕ
اِنَّ اللّٰهَ يَفْعَلُ مَا يُرِيْدُ ﴿١٤﴾ مَنْ كَانَ يَظُنُّ اَنْ لَّنْ
يَّنْصُرَهُ اللّٰهُ فِى الدُّنْيَا وَالْاٰخِرَةِ فَلْيَمْدُدْ بِسَبَبٍ اِلَى
السَّمَآءِ ثُمَّ لْيَقْطَعْ فَلْيَنْظُرْ هَلْ يُذْهِبَنَّ كَيْدُهٗ مَا يَغِيْظُ ﴿١٥﴾



7. పునరుత్థాన దినము రానున్నది. అందెట్టి సందేహము లేదు. దేవుఁడు, గోరీలలో నుండు వారిని లేపును. 8:9. జనులలో కొందఱు జ్ఞానము, ప్రమాణము ప్రకాశవంతమగు గ్రంథము లేకుండనే దేవుని మార్గము నుండి (ప్రజలను) తప్పించుటకు, గర్వించుచు దేవుని విషయమున వాదించు వారును గలరు. ఇట్టి వారికి ఇహలోకమందు అవమాన మున్నది. మఱియు తీర్పు దినమందు వారికి దహించు నగ్ని బాధను రుచి చూపెదము. 10. ఇది ముందుగ మీ చేతులార చేసి పంపుకొన్న దానికి ఫలము. దేవుఁడు (తన) సృష్టికి అన్యాయము చేయఁడు. (అని వారితో చెప్పఁబడును.) 11. జనులలో కొందఱు అంచున నిలిచి దేవుని నారాధించువారు గలరు. పిదప వారికి మేలు లభించినచో ప్రార్థనతో తృప్తి పొందుదురు. వారికి పరిశోధన గలిగినచో ముఖము త్రిప్పికొని వెనుకకు మరలిపోవుదురు. వారు ఇహమును పరమును పోఁగొట్టుకొనిరి. ఇది చాల స్పష్టమైన నష్టము. 12. అల్లాఁను వదలి తమకు నష్టము గాని లాభము గాని చేయఁజాలని వానిని ప్రార్థింప మొదలు పెట్టుదురు. అది చాల గొప్ప దుర్మార్గము. 13. ఎవ్వనిచే లాభము కంటె నష్టమే త్వరలో కలుగనున్నదో అట్టి వానినే వారు ప్రార్థింతురు. నిశ్చయముగ ఇట్టి సహాయుఁడు చాల చెడ్డవాఁడు. మఱి ఇట్టి స్నేహితుఁడు చాల చెడ్డవాఁడు. 14. ఎవరు విశ్వసించి సత్కార్యములు చేసిరో నిశ్చయముగ వారిని కాలువలు ప్రవహించు స్వర్గ వనములలో దేవుఁడు ప్రవేశింపఁజేయును. దేవుఁడు తాను కోరునది చేయును. 15. దేవుఁడు ఇహ పరములందు ప్రవక్తకు తోడుపడఁడు అని ఎవఁడు తలంచునో వాఁడు ఒక త్రాడును పైన కట్టి యురి వేసికొనవలెను. వాని యత్నము వలన వానికి కోపము గలిగించునది పోయినదా అని చూచు కొనవలెను.

16. వ-కజా-లిక-అన్-జేల్నాహు-ఆయాతిమ్-బయ్యి-
నాతిన్-వ-అన్నల్లాహ-యహ్దీ-మన్-యురీద్. 17. ఇన్నల్ల-
జీన-ఆమనూ-వల్లజీన-హాదూ-వస్-సాబి-ఈన-వన్-
నసారా-వల్-మజూస-వల్లజీన-అష్రకూ. ఇన్నల్లాహ-
యఫ్-సిలు-బైన-హుమ్-యౌమల్-ఖియామతి. ఇన్న
ల్లాహ-తలా-కుల్లి-షైఇన్-షహీద్. 18. అలమ్-తర-
అన్నల్లాహ-యస్-జుదు-లహూ-మన్-ఫిస్-సమా-వాతి-
వమన్-ఫిల్-అర్జి-వష్-షమ్సు-వల్-ఖమరు-వన్-
నుజూము-వల్-జిబాలు-వష్-షజరు-వద్-దవాబ్బు-వ-
కసీరుమ్-మినన్-నాసి.వ-కసీరున్-హఖ్ఖ-తలైహిల్-
తజాబు. వ-మన్-యుహి-నిల్లాహు-ఫమా-లహూ-మిమ్-
ముక్-రిమిన్. ఇన్న-ల్లాహ-యఫ్-తలు-మా-యాషాఉ. 19.
హాజాని-ఖస్-మానిఖ్-తసేమూ-ఫీ-రబ్బిహిమ్-ఫల్లజీన-
కఫరూ-ఖుత్-తితత్-లహుమ్-సియాబుమ్-మిన్నారిన్.
యుసబ్బు-మిన్-ఫౌఖీ-రుఉ-సిహిముల్-హమీమ్. 20.
యుస్-హరు-బిహీ-మా-ఫీ-బుతూనిహిమ్-వల్-జులూద్.
21. వ-లహుమ్-మఖా-మిఉ-మిన్-హదీద్. 22. కుల్ల-మా-
అరాదూ-అన్-యఖ్-రుజూ-మిన్హా-మిన్-గమ్మిన్-
ఉఈదూ-ఫీహా-వ-జూఖూ-తజా-బల్-హరీఖ్. 23. ఇన్న-
ల్లాహ-యుద్-ఖిలుల్-లజీన-ఆమనూ-వ-తమి-లుస్-
సాలి-హాతి-జన్నాతిన్-తజ్రీ-మిన్-తహ్తి-హల్-అన్-హారు-
యుహల్లౌన-ఫీహా-మిన్-అసా-విర-మిన్-జహ-బిన్-వలూ-
లుఅన్-వ-లిబా-సుహుమ్-ఫీహా-హరీర్.



وَكَذٰلِكَ اَنْزَلْنٰهُ اٰيٰتٍۭ بَيِّنٰتٍ ۙ وَّاَنَّ اللّٰهَ يَهْدِيْ مَنْ يُّرِيْدُ ﴿۱۶﴾
اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَالَّذِيْنَ هَادُوْا وَالصّٰبِـِٕيْنَ وَالنَّصٰرٰى
وَالْمَجُوْسَ وَالَّذِيْنَ اَشْرَكُوْٓا ۖ اِنَّ اللّٰهَ يَفْصِلُ بَيْنَهُمْ يَوْمَ الْقِيٰمَةِ ۭ
اِنَّ اللّٰهَ عَلٰي كُلِّ شَيْءٍ شَهِيْدٌ ﴿۱۷﴾ اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ يَسْجُدُ لَهٗ مَنْ
فِي السَّمٰوٰتِ وَمَنْ فِي الْاَرْضِ وَالشَّمْسُ وَالْقَمَرُ وَالنُّجُوْمُ وَ
الْجِبَالُ وَالشَّجَرُ وَالدَّوَاۗبُّ وَكَثِيْرٌ مِّنَ النَّاسِ ۭ وَكَثِيْرٌ حَقَّ
عَلَيْهِ الْعَذَابُ ۭ وَمَنْ يُّهِنِ اللّٰهُ فَمَا لَهٗ مِنْ مُّكْرِمٍ ۭ اِنَّ اللّٰهَ
السجدة يَفْعَلُ مَا يَشَاۗءُ ﴿۱۸﴾ هٰذٰنِ خَصْمٰنِ اخْتَصَمُوْا فِيْ رَبِّهِمْ ۡ
فَالَّذِيْنَ كَفَرُوْا قُطِّعَتْ لَهُمْ ثِيَابٌ مِّنْ نَّارٍ ۭ يُصَبُّ مِنْ
فَوْقِ رُءُوْسِهِمُ الْحَمِيْمُ ﴿۱۹﴾ يُصْهَرُ بِهٖ مَا فِيْ بُطُوْنِهِمْ وَالْجُلُوْدُ ﴿۲۰﴾
وَلَهُمْ مَّقَامِعُ مِنْ حَدِيْدٍ ﴿۲۱﴾ كُلَّمَآ اَرَادُوْٓا اَنْ يَّخْرُجُوْا
ع مِنْهَا مِنْ غَمٍّ اُعِيْدُوْا فِيْهَا ۤ وَذُوْقُوْا عَذَابَ الْحَرِيْقِ ﴿۲۲﴾
اِنَّ اللّٰهَ يُدْخِلُ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ جَنّٰتٍ
تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ يُحَلَّوْنَ فِيْهَا مِنْ
اَسَاوِرَ مِنْ ذَهَبٍ وَّلُؤْلُؤًا ۭ وَلِبَاسُهُمْ فِيْهَا حَرِيْرٌ ﴿۲۳﴾



16. ఇట్టు స్పష్టమైన సూచనలు గల ఖురానును పంపితిమి. దేవుఁడు తాను కోరువారికి మార్గము చూపును. 17. నిశ్చయముగ దేవుఁడు, తీర్పు దినమందు ముసల్మానులు, యహూదీలు, సాబియీనులు, నస్రానీలు, మజూసీలు, పెక్కు దైవారాధకులు అనువారి మధ్య తీర్పు చేయును, నిశ్చయముగ సర్వము దేవునికి తెలియును. 18. ఆకాశములలో నున్నవారు, భూమిలోనున్నవారు, సూర్యుఁడు చంద్రుఁడు నక్షత్రములు పర్వతములు, వృక్షములు, జంతువులు, అనేకమంది జనులు దేవునికి సాష్టాంగపడుటను నీవు చూచుట లేదా! పెక్కు మంది శిక్షకు పాత్రులైరి. ఎవరికి దేవుఁడు అవమానము నొసంగునో వారి కెవరును గౌరవము నొసంగువారు లేరు. నిశ్చయముగ దేవుఁడు తాను కోరునది చేయును. 19. ఈ రెండు తెగలవారును తమ ప్రభువును గూర్చి వాదులాడిరి. కావున అందు తిరస్కరించిన అవిశ్వాసులకు అగ్ని వస్త్రములు నిర్మింపఁబడును. వారి తలలపై సల సల క్రాగు నీళ్లు పోయఁబడును. 20. దాని వలన వారి కడుపులలో నున్నదియును, వారి చర్మములును కరఁగిపోవును. 21. వారిని కొట్టుటకు ఇనుప సమ్మెట లున్నవి. 22. వారు తమకు ఊపిరి ఆడక నరకము నుండి వెలుపలికి వచ్చుటకు కోరునపుడెల్ల తిరిగి అందులోనే వేయఁబడుదురు. కాల్చునట్టి బాధను పొందుఁడు అని వారికిఁ జెప్పఁబడును. 23. విశ్వసించి సత్కార్యములు చేసిన వారికి, నిశ్చయముగ దేవుఁడు, కాలువలు పాఱు స్వర్గవనములలో ప్రవేశింపఁబెట్టును. అందు వారికి బంగారు కంకణములు, ముత్యములు తొడిగింపఁబడును. అందు వారి వస్త్రములు పట్టువిగ నుండును.

24. వ-హుదూ-ఇలత్-తయ్యిబి-మినల్-ఖౌలి-వ-హుదూ-
ఇలా-సిరా-తిల్-హమీద్. 25. ఇన్నల్ల-జీన-కఫరూ-వ-
యసుద్దూన-అన్-సబీ-లిల్లాహి-వల్-మస్-జిదిల్-
హరామిల్-లజీ-జఅల్నాహు-లిన్నాసి-సవా-అనిల్-ఆకిఫు-
ఫీహి-వల్-బాద్. వ-మన్-యురిద్-ఫీహి-బి-ఇల్-హాదిమ్-
బి-జుల్-మిన్-నుజిఖ్-హు-మిన్-అజా-బిన్-అలీమ్. 26.
వ-ఇజ్-బవ్వానా-లి-ఇబ్రాహీమ-మకా-నల్-బైతి-అల్-లా-
తుష్రిక్-బీ-షైఅన్-వ-తహ్హిర్-బై-తియ-లిత్-తౌఇఫీన-
వల్-ఖాఇమీన-వర్-రుక్క-ఇస్సుజూద్. 27. వ-అజ్-
జిన్-ఫిన్నాసి-బిల్-హజ్జి-యాతూక-రిజా-లన్-వ-అలా-
కుల్లి-జామిరిన్-యాతీన-మిన్-కుల్లి-ఫజ్-జిన్-అమీఖ్.
28. లి-యష్-హదూ-మనా-ఫిఅ-లహుమ్-వ-యజ్-
కురుస్-మల్లాహి-ఫీ-అయ్యా-మిమ్-మత్-లూమాతిన్-
అలా-మా-రజఖ-హుమ్-మిమ్-బహీ-మతిల్-అన్-ఆమి-
ఫ-కులూ-మిన్హా-వ-అత్-ఇముల్-బాఇసల్-ఫఖీర్. 29.
సుమ్మల్-యఖ్జూ-తఫ-సహుమ్-వల్-యూఫూ-నుజూ-
రహుమ్-వల్-యత్-తవ్వఫూ-బిల్-బైతిల్-అతీఖ్. 30.
జాలిక-వ-మన్-యు-అజ్-జిమ్-హురుమా-తిల్లాహి. ఫ-
హువ-ఖైరుల్-లహూ-ఇన్ద-రబ్బిహీ. వ-ఉహిల్లత్-
లకుముల్-అన్-ఆము-ఇల్లా-మా-యుత్లా-అలై-కుమ్-
ఫజ్-తని-బుర్-రిజ్స-మినల్-ఔసాని. వజ్-తని-బూ-
ఖౌలజ్-జూర్.



وهدوا الى الطيب من القول وهدوا الى صراط
الحميد ٢٤ ان الذين كفروا ويصدون عن سبيل الله
والمسجد الحرام الذى جعلنه للناس سواء العاكف
فيه والباد ومن يرد فيه بالحاد بظلم نذقه من
عذاب اليم ٢٥ واذ بوانا لابرهيم مكان البيت ان لا ع ٣ / ١٠
تشرك بى شيئا وطهر بيتى للطائفين والقائمين و
الركع السجود ٢٦ واذن فى الناس بالحج ياتوك رجالا
وعلى كل ضامر ياتين من كل فج عميق ٢٧ ليشهدوا
منافع لهم ويذكروا اسم الله فى ايام معلومت
على ما رزقهم من بهيمة الانعام فكلوا منها
واطعموا البائس الفقير ٢٨ ثم ليقضوا تفثهم
وليوفوا نذورهم وليطوفوا بالبيت العتيق ٢٩
ذلك ومن يعظم حرمت الله فهو خير له عند ربه
واحلت لكم الانعام الا ما يتلى عليكم فاجتنبوا
الرجس من الاوثان واجتنبوا قول الزور ٣٠

منزل ٤

24. వారు మంచి మాటను పొందిరి. మఱియు స్తవనీయుఁడగు దేవుని మార్గము పొందిరి. 25. అవిశ్వాసు
లైనట్టివారు (ఇతరులను) దేవుని మార్గము నుండియు మస్జిదె హరాము (కాబా) నుండియు ఆటంకపఱచు
చున్నారు. దానిని మేము అందఱి కొఱకు సమానముగఁ జేసి యున్నారము. అందు నివసించు వారును బయట
నుండి వచ్చు వారును సమానులు. ఎవఁడు అందు అన్యాయముగ దుర్మార్గములఁ జేయఁగోరునో వానికి వాల
దుఃఖకరమైన బాధను రుచి చూపెదము. 26. మేము కాబా మసీదు స్థలమును ఇబ్రాహీమునకు చూపినపుడు.
“ఎవ్వని నైనను నాకు సాటిగ కల్పింపకుము. ప్రదక్షిణము చేయు వారి కొఱకును (ప్రార్థనలో) నిలుచు వారి కొఱకును
రుకూ చేయు వారి కొఱకును సాష్టాంగపడు వారి కొఱకును నా గృహమును పవిత్రముగ నుంచుము. 27. కాబా
యాత్రను గూర్చి ప్రజలకు ప్రకటింపుము. వారు నీ యొద్దకు పాదచారులుగను, చాల దూర మార్గముల నుండి
వచ్చు బక్క యొంటెలపై నెక్కి వత్తురు.” అని పలికితిమి. 28. వారు తమ లాభములు పొందుటకును, తెలిసియున్న
కొన్ని దినములలో దేవుఁడు వారికి నొసంగియున్న పశుజంతువులపై దేవుని పేరు పఠించుటకును, (అట్లు
ప్రకటింపుము.) ఆ పిదప మీరును దానిని తినుఁడు. నిర్భాగ్యులైన పేదలకుఁ గూడ నొసంగుఁడు. 29. పిదప వారు
తమ మురికిని తొలఁగించుకొన వలెను. తమ మ్రొక్కుబడులు చెల్లింపవలెను. మఱియు పురాతన గృహమును
ప్రదక్షిణింప వలెను. 30. ఇది వింటిరి. ఎవఁడు దేవుని ధర్మములను గౌరవించునో వానికి ఆతని ప్రభువునొద్ద
మేలున్నది. మీకు తెలుపఁబడు జంతువులు తప్ప మిగిలిన పశువులను తినుట మీకు ధర్మము. కావున విగ్రహముల
యొక్క అపవిత్రత నుండి తొలఁగియుండుఁడు. అసత్యమైన పలుకు నుండి దూరముగ నుండుఁడు.

31. హునఫాఅ-లిల్లాహి-గైర-ముష్-రికీన-బిహీ. వ-మన్-యుష్-రిక్-బిల్లాహి-ఫక-అన్నమా-ఖర్ర-మినస్-సమాఇ-ఫ-తఖ్-తఫు-హుత్-తైరు-ఔ-తహ్వీ-బిహిర్-రీహు-ఫీ-మకానిన్-సహీఖ్. 32. జాలిక-వ-మన్-యు-అజ్-జిమ్-షఆ-ఇరల్లాహి-ఫఇన్నహా-మిన్-తఖ్వల్-ఖులూబ్. 33. లకుమ్-ఫీహా-మనా-ఫిఉ-ఇలా-అజ-లిమ్-ముసమ్మన్-సుమ్మ-మహిల్లుహా-ఇలల్-బైతిల్-అతీఖ్. 34. వ-లి-కుల్లి-ఉమ్మతిన్-జఅల్నా-మన్-సకల్-లియజ్-కురుస్-మల్లాహి-అలా-మా-రజఖహుమ్-మిమ్-బహీమతిల్-అన్ఆమి. ఫ-ఇలా-హుకుమ్-ఇలా-హున్-వాహి-దున్-ఫ-లహూ-అస్-లిమూ-వ-బష్షి-రిల్-ముఖ్-బితీన్. 35. అల్లజీన-ఇజా-జుకి-రల్లాహు-వ-జిలత్-ఖులూ-బుహుమ్-వస్-సాబిరీన-అలా-మా-అసాబహుమ్-వల్-ముఖీ-మిస్-సలాతి-వ-మిమ్మా-రజఖ్నా-హుమ్-యున్-ఫిఖూన్. 36. వల్-బుద్న-జఅల్నాహా-లకుమ్-మిన్-షఆ-ఇ-రిల్లాహి-లకుమ్-ఫీహా-ఖైరున్-ఫజ్-కురుస్-మల్లాహి-అలైహా-సవాఫ్ఫ-ఫ-ఇజా-వజ-బత్-జనూ-బుహా-ఫ-కులూ-మిన్హా-వ-అత్-ఇముల్-ఖానిఅ. వల్-ముఅ్-తర్ర. కజాలిక-సఖ్-ఖర్నాహా-లకుమ్-ల-అల్లకుమ్-తష్-కురూన్. 37. లన్-యనా-లల్లాహ-లుహూ-ముహా-వలా-దిమా-ఉహా-వలాకిన్-యనా-లు-హుత్-తఖ్వా మిన్కుమ్ కజాలిక-సఖ్ఖరహా-లకుమ్-లితు కబ్బిరు-ల్లాహ-అలామా-హదా-కుమ్-వ-బష్షి-రిల్-ముహ్-సినీన్.

اقترب للناس ١٧ ٣٣٧ الحج ٢٢

حُنَفَآءَ لِلّٰهِ غَيْرَ مُشْرِكِيْنَ بِهٖ ؕ وَمَنْ يُّشْرِكْ بِاللّٰهِ فَكَاَنَّمَا
خَرَّ مِنَ السَّمَآءِ فَتَخْطَفُهُ الطَّيْرُ اَوْ تَهْوِيْ بِهِ الرِّيْحُ فِيْ
مَكَانٍ سَحِيْقٍ ﴿٣١﴾ ذٰلِكَ ۗ وَمَنْ يُّعَظِّمْ شَعَآئِرَ اللّٰهِ فَاِنَّهَا مِنْ
تَقْوَى الْقُلُوْبِ ﴿٣٢﴾ لَكُمْ فِيْهَا مَنَافِعُ اِلٰۤى اَجَلٍ مُّسَمًّى ثُمَّ
مَحِلُّهَاۤ اِلَى الْبَيْتِ الْعَتِيْقِ ﴿٣٣﴾ وَلِكُلِّ اُمَّةٍ جَعَلْنَا مَنْسَكًا
لِّيَذْكُرُوا اسْمَ اللّٰهِ عَلٰى مَا رَزَقَهُمْ مِّنْۢ بَهِيْمَةِ الْاَنْعَامِ ؕ
فَاِلٰهُكُمْ اِلٰهٌ وَّاحِدٌ فَلَهٗۤ اَسْلِمُوْا ؕ وَبَشِّرِ الْمُخْبِتِيْنَ ﴿٣٤﴾
الَّذِيْنَ اِذَا ذُكِرَ اللّٰهُ وَجِلَتْ قُلُوْبُهُمْ وَالصّٰبِرِيْنَ عَلٰى
مَاۤ اَصَابَهُمْ وَالْمُقِيْمِى الصَّلٰوةِ ۙ وَمِمَّا رَزَقْنٰهُمْ يُنْفِقُوْنَ ﴿٣٥﴾
وَالْبُدْنَ جَعَلْنٰهَا لَكُمْ مِّنْ شَعَآئِرِ اللّٰهِ لَكُمْ فِيْهَا خَيْرٌ ۖ
فَاذْكُرُوا اسْمَ اللّٰهِ عَلَيْهَا صَوَآفَّ ۚ فَاِذَا وَجَبَتْ جُنُوْبُهَا
فَكُلُوْا مِنْهَا وَاَطْعِمُوا الْقَانِعَ وَالْمُعْتَرَّ ؕ كَذٰلِكَ سَخَّرْنٰهَا
لَكُمْ لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿٣٦﴾ لَنْ يَّنَالَ اللّٰهَ لُحُوْمُهَا وَلَا
دِمَآؤُهَا وَلٰكِنْ يَّنَالُهُ التَّقْوٰى مِنْكُمْ ؕ كَذٰلِكَ سَخَّرَهَا
لَكُمْ لِتُكَبِّرُوا اللّٰهَ عَلٰى مَا هَدٰىكُمْ ؕ وَبَشِّرِ الْمُحْسِنِيْنَ ﴿٣٧﴾

منزل ٤

31. దేవునికి సాటి కల్పింపక ఒక్క దేవునివారలై యుండుఁడు. ఎవఁడు దేవునికి సాటి కల్పించునో వాఁడు ఆకాశము నుండి పడఁగా మధ్యనే పక్షులు ఎత్తికొని పోయెను. లేదా వానిని గాలి దీసికొనిపోయి దూర ప్రదేశములో పడఁగొట్టునని అనుకొన్నది. 32. ఇది వింటిరి. ఎవడు దేవుని సూచనలను గౌరవించునో ఆ గౌరవము హృదయముల నుండి వచ్చిన భక్తి యున్నది. 33. కొంత నియమిత కాలము వఱకు వానివలన మీకు లాభములున్నవి. ఆ పిదప అవి ఆ పురాతన గృహమునకు చేరవలెను. 34. తమకు దేవుఁ డొసంగి యున్న జంతువులను దేవుని పేరు ఉచ్చరించి కోయవలెనని ప్రతి జాతి వారికి ఖుర్బానీ నియమించి యున్నారము. పూజ్యుఁడు దేవుఁడు ఒక్కఁడే. కావున మీరు అతనికే విధేయులై యుండుఁడు. (ఓ ముహమ్మదు!) వినయము గల వారికి సంతోష వార్త వినిపింపుము. 35. దేవుని నామము ఉచ్చరింపఁబడి నపుడు వారి హృదయములు భయపడును. వారికిఁ గలుగు ఆపదలను వారు సహింతురు. వారు నమాజులను స్థిరముగ సలుపుదురు. మేము వారికి నొసంగి యున్న దాని నుండి ఖర్చు చేయుదురు. 36. ఖుర్బానీ ఒంటెలను మీ కొఱకు దేవుని సూచనలఁగఁ జేసి యున్నారము. అందు మీకు మేలున్నది. కావున వానిని వరుసగా నిలువఁ బెట్టి దేవుని పేరు వానిపై పఠింపుఁడు. పిదప అవి తమ ప్రక్కలపై క్రింద పడినపుడు వానిని తినుఁడు. యాచింపని పేదలకును యాచించు వారికిని పెట్టుఁడు. మీరు కృతజ్ఞత చూపుటకై యిట్లు వానిని మీ వశము చేసితిమి. 37. వాని మాంసము గాని వాని నెత్తురు గాని దేవునికి చేరవు. కాని మీ భక్తి యాతనికి చేరుచున్నది. దేవుఁడు మీకు సన్మార్గము చూపినందులకు మీరు ఆతని గొప్పతనము కొనియాడుటకై ఇట్లు వానిని (ఖుర్బానీ పశువులను) మీ వశము చేసితిమి. ( ఓ ముహమ్మదు!) భక్తి పూర్వకముగ సత్కార్యములు చేయు వారికి సంతోష వార్త వినిపింపుము.

38. ఇన్నల్లాహ-యుదా-ఫిఉ-అనిల్-లజీన-ఆమనూ. ఇన్నల్లాహ-లా-యుహిబ్బు-కుల్ల-ఖవ్వానిన్-కఫూర్. 39. ఉజీన-లిల్ల-జీన-యుఖా-తలూన-బి-అన్నహుమ్-జులిమూ-వ-ఇన్నల్లాహ-అలా-నస్-రిహిమ్-ల-ఖదీర్. 40. అల్ల-జీన-ఉఖ్-రిజూ-మిన్-దియా-రిహిమ్-బి-గైరి-హఖ్-ఖిన్-ఇల్లా-అన్-యఖూలూ-రబ్బు-నల్లాహు-వలౌ-లా-దఫ్-ఉల్లా-హిన్-నాస-బఅ్-జహుమ్-బి-బఅ్-జిల్-ల-హుద్దిమత్-సేవామిఉ-వ-బియ-ఉన్-వ-సెలా-వాతున్-వ-మసాజిదు-యుజ్-కరు-ఫీ-హస్-ముల్లాహి-కసీ-రన్-వ-ల-యన్-సు-రన్నల్లాహు-మన్-యన్-సురుహూ. ఇన్నల్లాహ-ల-ఖవియ్యున్-అజీజ్. 41. అల్లజీన-ఇమ్-మక్కన్నా-హుమ్-ఫిల్-అర్‌జి-అఖా-ముస్-సెలాత-వ-ఆత-వుజ్-జకాత-వ-అమరూ-బిల్-మఅ్-రూఫి-వ-నహౌ-అనిల్-మున్-కరి.వ-లిల్లాహి-ఆఖిబతుల్-ఉమూర్. 42. వ-ఇన్-యుకజ్-జిబూక-ఫఖద్-కజ్-జబత్-ఖబ్లహుమ్-ఖౌము-నూహిన్-వ-ఆదున్-వసమూద్. 43. వ-ఖౌము-ఇబ్రాహీమ-వ-ఖౌము-లూత్. 44. వ-అస్-హాబు-మద్య-న-వ-కుజ్-జిబ-మూసా-ఫ-అమ్-లైతు-లిల్-కాఫిరీన-సుమ్మ-అఖజ్-తుహుమ్-ఫ-కైఫ-కాన-నకీరి. 45. ఫక-అయ్యిమ్-మిన్-ఖర్యతిన్-అహ్-లక్నాహా-వ-హియ-జాలి-మతున్-ఫ-హియ-ఖావి-యతున్-అలా-ఉరూ-షిహా-వ-బీరిమ్-ముఅత్‌తే-లతిన్-వ-ఖస్‌రిమ్-మషీద్. 46. అఫ-లమ్-యసీరూ-ఫిల్-అర్‌జి-ఫ-తకూన-లహుమ్-ఖులూ-బున్-యఅ్-ఖిలూన-బిహా-ఔ-ఆజా-నున్-యస్-మఊన-బిహా-ఫ-ఇన్నహా-లాతఅ్-మల్-అబ్‌సారు-వలాకిన్-తఅ్-మల్-ఖులూబుల్-లతీ-ఫిస్-సుదూర్.

اقترب للناس ١٧ ٣٣٨ الحج ٢٢

إِنَّ اللَّهَ يُدَافِعُ عَنِ الَّذِينَ آمَنُوا إِنَّ اللَّهَ لَا يُحِبُّ كُلَّ
خَوَّانٍ كَفُورٍ ﴿٣٨﴾ أُذِنَ لِلَّذِينَ يُقَاتَلُونَ بِأَنَّهُمْ ظُلِمُوا وَإِنَّ اللَّهَ
عَلَىٰ نَصْرِهِمْ لَقَدِيرٌ ﴿٣٩﴾ الَّذِينَ أُخْرِجُوا مِنْ دِيَارِهِمْ بِغَيْرِ حَقٍّ
إِلَّا أَنْ يَقُولُوا رَبُّنَا اللَّهُ وَلَوْلَا دَفْعُ اللَّهِ النَّاسَ بَعْضَهُمْ
بِبَعْضٍ لَهُدِّمَتْ صَوَامِعُ وَبِيَعٌ وَصَلَوَاتٌ وَمَسَاجِدُ يُذْكَرُ
فِيهَا اسْمُ اللَّهِ كَثِيرًا وَلَيَنْصُرَنَّ اللَّهُ مَنْ يَنْصُرُهُ إِنَّ اللَّهَ لَقَوِيٌّ
عَزِيزٌ ﴿٤٠﴾ الَّذِينَ إِنْ مَكَّنَّاهُمْ فِي الْأَرْضِ أَقَامُوا الصَّلَاةَ وَآتَوُا
الزَّكَاةَ وَأَمَرُوا بِالْمَعْرُوفِ وَنَهَوْا عَنِ الْمُنْكَرِ وَلِلَّهِ عَاقِبَةُ
الْأُمُورِ ﴿٤١﴾ وَإِنْ يُكَذِّبُوكَ فَقَدْ كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوحٍ وَعَادٌ
وَثَمُودُ ﴿٤٢﴾ وَقَوْمُ إِبْرَاهِيمَ وَقَوْمُ لُوطٍ ﴿٤٣﴾ وَأَصْحَابُ مَدْيَنَ وَكُذِّبَ
مُوسَىٰ فَأَمْلَيْتُ لِلْكَافِرِينَ ثُمَّ أَخَذْتُهُمْ فَكَيْفَ كَانَ نَكِيرِ ﴿٤٤﴾
فَكَأَيِّنْ مِنْ قَرْيَةٍ أَهْلَكْنَاهَا وَهِيَ ظَالِمَةٌ فَهِيَ خَاوِيَةٌ عَلَىٰ عُرُوشِهَا
وَبِئْرٍ مُعَطَّلَةٍ وَقَصْرٍ مَشِيدٍ ﴿٤٥﴾ أَفَلَمْ يَسِيرُوا فِي الْأَرْضِ فَتَكُونَ
لَهُمْ قُلُوبٌ يَعْقِلُونَ بِهَا أَوْ آذَانٌ يَسْمَعُونَ بِهَا فَإِنَّهَا لَا
تَعْمَى الْأَبْصَارُ وَلَٰكِنْ تَعْمَى الْقُلُوبُ الَّتِي فِي الصُّدُورِ ﴿٤٦﴾

منزل ٤

38. విశ్వసించిన వారి నుండి శత్రువులను నిశ్చయముగ దేవుఁడు తొలఁగించును. దేవుఁడు ప్రతి విశ్వాస ద్రోహిని కృతఘ్నుని ప్రేమింపఁడు. 39. ఎవరితో అవిశ్వాసులు యుద్ధము చేయుచున్నారో, వారికి యుద్ధమునకై సెల వొసంగఁబడెను. ఎందుకన వారిపై నన్యాయములు చేయఁబడెను. దేవుఁడు వారికి సహాయము చేయు శక్తి గలిగి యున్నాఁడు. 40. వారు మా ప్రభువు "అల్లాః" అని పలికినందున అన్యాయముగ తమ ఇండ్లనుండి తఱుమఁబడిరి. దేవుఁడు కొందఱు జనులచే కొందఱిని మల్లఁగొట్ట కుండినచో మఠములు గుళ్లు యూదుల దేవాలయములు దేవుని నామము ఎక్కువగ పఠింపఁబడు మసీదులు పడఁగొట్టఁబడి యుండును. ఎవఁడు దేవునికి సహాయముచేయునో తప్పక వానికి దేవుఁడు తోడుపడును. నిశ్చయముగ దేవుఁడు బలశాలి. సర్వశక్తుఁడు. 41. మేము వారికి లోకములో అధికారము నొసంగినచో వారు నమాజులను స్థిరముగ సలుపుదురు. విధిదానము (జకాతు) చెల్లింతురు. మంచి పనులు చేయవలెనని అజ్ఞాపింతురు. చెడు కార్యములను నిషేదింతురు. అన్ని విషయముల ఫలితము దేవుని చేతిలో నున్నది. 42 : 44. వారు నిన్ను తిరస్కరించినచో వారికి పూర్వము గడచిన నూహు, ఆదు, సమూదువారి జనులును, ఇబ్రాహీము జనులును లూతు జనులును, మద్యను పురనివాసులును (మా ప్రవక్తలను) తిరస్కరించి యున్నారు. మూసా తిరస్కరింపఁబడెను. ఆ పిదప తిరస్కరించిన వారిని కొంతకాలము వదలితిని. తరువాత వారిని (శిక్షలో) పట్టితిని. కావున నాశిక్ష యెట్లుండెనో (చూడుఁడు). 45. ఎన్నియో పురములను మేము నాశము చేసితిమి. అవి పాపములు గలవిగ నుండెను. ఇపుడు అవి తమ కప్పులతో సహ కూలి యున్నవి. పెక్కు బావులు పాడుపడి యున్నవి. గొప్ప గట్టి మేడలు నాశములై యున్నవి. 46. ఏమి? వారు భూమిలో ప్రయాణము చేయలేదా! దానివలన వారి హృదయములు గ్రహించునవి అగును (గదా). లేదా వారి చెవులు వినునవి అగును (గదా). కన్నులు గ్రుడ్డివి కావు. కాని ఱొమ్ములలో నున్న హృదయములు గ్రుడ్డివి అగుచున్నవి.

47. వ-యస్-తత్-జిలూ-నక-బిల్-అజాబి-వలన్-యుఖ్-లి-ఫల్లాహు-వత్-దహూ. వ-ఇన్న-యౌమన్-ఇన్ద-రబ్బిక-క-అల్ఫి-సనతిమ్-మిమ్మా-తఉద్దూన్. 48. వ-క-అయ్యిమ్-మిన్-ఖర్యతిన్-అమ్-లైతు-లహా-వ-హియ-జాలిమతున్-సుమ్మ-అఖజ్-తుహా-వ-ఇలయ్యల్-మసీర్. 49. ఖుల్-యా-అయ్యు-హన్నాసు-ఇన్నమా-అన-లకుమ్-నజీరుమ్-ముబీన్. 50. ఫల్లజీన-ఆమనూ-వ-అమి-లుస్-సాలి-హాతి-లహుమ్-మగ్-ఫిర-తున్-వ-రిజ్-ఖున్-కరీమ్. 51. వల్లజీన-సఔ-ఫీ-ఆయాతినా-ముఆ-జిజీన-ఉలాఇక-అస్-హాబుల్-జౌజ-హీమ్. 52. వమా-అర్సల్నా-మిన్-ఖబ్-లిక-మిర్-రసూలిన్-వలా-నబియ్యిన్-ఇల్లా-ఇజా-తమన్నా-అల్-ఖష్-షైతాను-ఫీ-ఉమ్-నియ్యతిహీ-ఫ-యన్-స-ఖుల్లాహు-మా-యుల్-ఖిష్-షైతాను-సుమ్మ-యుహ్-కి-ముల్లాహు-ఆయాతిహీ. వల్లాహు-అలీమున్-హకీమ్. 53. లి-యజ్-అల-మా-యుల్-ఖిష్-షైతాను-ఫిత్-నతల్-లిల్ల-జీన-ఫీ-ఖులూ-బిహిమ్-మర-జున్-వల్-ఖాసి-యతి-ఖులూ-బుహుమ్. వ-ఇన్నజ్-జాలిమీన-లఫీ-షిఖా-ఖిమ్-బఈద్. 54. వ-లి-యఅ్-లమల్ల-జీన-ఊతుల్-ఇల్మ-అన్న-హుల్-హఖ్ఖు-మిర్-రబ్బిక-ఫ-యూమినూ-బిహీ-ఫ-తుఖ్బిత-లహూ-ఖులూ-బుహుమ్. వ.ఇన్నల్లాహ-ల-హాదిల్ల-జీన-ఆమనూ-ఇలా-సిరాతిమ్-ముస్-తఖీమ్. 55. వలా-యజా-లుల్-లజీన-కఫరూ-ఫీ-మిర్య-తిమ్-మిన్హు-హత్తా-తాతియ-హుముస్-సాఅతు-బగ్-తతన్-ఔ-యాతి-య-హుమ్-అజాబు-యౌమిన్-అఖీమ్.



وَيَسْتَعْجِلُونَكَ بِالْعَذَابِ وَلَن يُخْلِفَ اللَّهُ وَعْدَهُ وَإِنَّ يَوْمًا
عِندَ رَبِّكَ كَأَلْفِ سَنَةٍ مِّمَّا تَعُدُّونَ ﴿٤٧﴾ وَكَأَيِّن مِّن قَرْيَةٍ
أَمْلَيْتُ لَهَا وَهِيَ ظَالِمَةٌ ثُمَّ أَخَذْتُهَا وَإِلَيَّ الْمَصِيرُ ﴿٤٨﴾ قُلْ
يَا أَيُّهَا النَّاسُ إِنَّمَا أَنَا لَكُمْ نَذِيرٌ مُّبِينٌ ﴿٤٩﴾ فَالَّذِينَ آمَنُوا وَ
عَمِلُوا الصَّالِحَاتِ لَهُم مَّغْفِرَةٌ وَرِزْقٌ كَرِيمٌ ﴿٥٠﴾ وَالَّذِينَ سَعَوْا
فِي آيَاتِنَا مُعَاجِزِينَ أُولَٰئِكَ أَصْحَابُ الْجَحِيمِ ﴿٥١﴾ وَمَا أَرْسَلْنَا
مِن قَبْلِكَ مِن رَّسُولٍ وَلَا نَبِيٍّ إِلَّا إِذَا تَمَنَّىٰ أَلْقَى الشَّيْطَانُ
فِي أُمْنِيَّتِهِ فَيَنسَخُ اللَّهُ مَا يُلْقِي الشَّيْطَانُ ثُمَّ يُحْكِمُ اللَّهُ
آيَاتِهِ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿٥٢﴾ لِّيَجْعَلَ مَا يُلْقِي الشَّيْطَانُ
فِتْنَةً لِّلَّذِينَ فِي قُلُوبِهِم مَّرَضٌ وَالْقَاسِيَةِ قُلُوبُهُمْ وَ
إِنَّ الظَّالِمِينَ لَفِي شِقَاقٍ بَعِيدٍ ﴿٥٣﴾ وَلِيَعْلَمَ الَّذِينَ أُوتُوا
الْعِلْمَ أَنَّهُ الْحَقُّ مِن رَّبِّكَ فَيُؤْمِنُوا بِهِ فَتُخْبِتَ لَهُ
قُلُوبُهُمْ وَإِنَّ اللَّهَ لَهَادِ الَّذِينَ آمَنُوا إِلَىٰ صِرَاطٍ مُّسْتَقِيمٍ ﴿٥٤﴾
وَلَا يَزَالُ الَّذِينَ كَفَرُوا فِي مِرْيَةٍ مِّنْهُ حَتَّىٰ تَأْتِيَهُمُ
السَّاعَةُ بَغْتَةً أَوْ يَأْتِيَهُمْ عَذَابُ يَوْمٍ عَقِيمٍ ﴿٥٥﴾



47. వారు శిక్ష తొందరగా రావలెనని నిన్ను కోరుచున్నారు. దేవుఁడు తన వాగ్దానమునకు వ్యతిరేకముగ నెన్నఁడును చేయఁడు. దేవుని యొద్దనున్న ఒక దినము మీరు లెక్కించు వేయి సంవత్సరములతో సమానము. 48. అనేక పురములను కొంతకాలము వదలిపెట్టితిని. అవి పాపములు గలవిగ నుండెను. పిదప (శిక్షలో) వానిని పట్టితిని. నాయొద్దకే మరలి రావలసి యున్నది. 49. ఓ జనులారా! నేను మిమ్ము స్పష్టముగ భయపెట్టు వాఁడను. 50. కావున ఎవరు విశ్వసించి సత్కార్యములు చేయుదురో వారికి మన్నింపును మంచి యాహారమును గలవు. 51. ఎవరు మా సూచనలను లొంగఁదీయుటకై ప్రయత్నింతురో వారు నరక నివాసులు. 52. మేము నీకు పూర్వము పంపియున్న ప్రవక్తయును నబీయును పఠించిన దానిఁగూర్చి సైతాను సందేహములు కల్పించెను. అపుడు సైతాను కల్పించిన సందేహములను దేవుఁడు నిర్మూలించును. పిదప దేవుఁడు తన సూచన (ధర్మము) లను స్థిర పఱచును. అల్లాః సర్వజ్ఞుఁడు. వివేచనా పరుఁడు. 53. ఎవరి హృదయములలో సందేహ రోగము గలదో మఱి ఎవరి హృదయములు కఠినములుగ నున్నవో వారికి సైతాను కల్పించు సందేహములు పరీక్షగ చేయుటకై (అట్లు చేసితిమి). దుర్మార్గులు దీర్ఘ విరోధమున పడియున్నారు. 54. ఎవరికి జ్ఞాన మొసంగఁ బడెనో వారు 'ఇది నీ ప్రభువునుండి వచ్చిన సత్యము' అని తెలిసికొని దానిని నమ్ముటకును వారి హృదయములు దానికి లోఁబడుటకును (అట్లు చేయఁబడును.) వాస్తవముగ దేవుఁడే, నమ్ము వారికి స్థిరమైన సన్మార్గము చూపువాఁడు. 55. అకస్మికముగ ప్రళయకాలము వారిపై వచ్చునంత వఱకును తిరస్కరించునట్టి వారికి దానిఁగూర్చి సందేహము వదలి పోదు.

56. అల్-ముల్కు-యౌ-మఇ-జీల్-లిల్లాహి-యహ్కుము-బైనహుమ్. ఫల్లజీన-ఆమనూ-వ-తమి-లుస్-సాలిహాతి-ఫీ-జన్నాతిన్-నఈమ్. 57. వల్లజీన-కఫరూ-వ-కజ్జబూ-బి-ఆయాతినా-ఫ-ఉలాఇక-లహుమ్-అజాబుమ్-ముహీన్. 58. వల్లజీన-హాజరూ-ఫీ-సబీ-లిల్లాహి-సుమ్మ-ఖుతిలూ-ఔ-మాతూ-ల-యర్జు-ఖన్న-హుముల్లాహు-రిజ్ఖన్-హసనన్. వ-ఇన్నల్లాహ-ల-హువ-ఖైరుర్-రాజిఖీన్. 59. ల-యుద్-ఖి-లన్నహుమ్-ముద్-ఖలన్-యర్-జౌనహూ. వ-ఇన్న-ల్లాహ-ల-అలీమున్-హలీమ్. 60. జాలిక-వమన్-ఆఖబ-బి-మిస్లి-మా-ఊఖిబ-బిహీ-సుమ్మ-బుగియ-అలైహి-ల-యన్-సురన్న-హుల్లాహు-ఇన్నల్లాహ-ల-అఫువ్వున్-గఫూర్. 61. జాలిక-బి-అన్న-ల్లాహ-యూ-లిజుల్-లైల-ఫిన్-నహారి-వ-యూలి-జున్-నహార-ఫిల్-లైలి-వ-అన్నల్లాహ-సమీ-ఉమ్-బసీర్. 62. జా-లిక-బి-అన్నల్లాహ-హువల్-హఖ్ఖు-వ-అన్నమా-యద్-ఊన-మిన్-దూనిహీ-హువల్-బాతిలు-వ-అన్నల్లాహ-హువల్-అలియ్యుల్-కబీర్. 63. అలమ్-తర-అన్నల్లాహ-అన్జల-మినస్-సమాఇ-మా-అన్-ఫ-తుస్-బిహుల్-అర్జు-ముఖ్-జర్ర-తన్. ఇన్నల్లాహ-లతీ-ఫున్-ఖబీర్. 64. లహూ-మా-ఫిస్-సమా-వాతి-వమా-ఫిల్-అర్జి-వ-ఇన్నల్లాహ-ల-హువల్-గనియ్యుల్-హమీద్.



اَلْمُلْكُ يَوْمَئِذٍ لِّلّٰهِ ؕ يَحْكُمُ بَيْنَهُمْ ؕ فَالَّذِيْنَ اٰمَنُوْا وَ
عَمِلُوا الصّٰلِحٰتِ فِيْ جَنّٰتِ النَّعِيْمِ ﴿٥٦﴾ وَالَّذِيْنَ كَفَرُوْا وَ
كَذَّبُوْا بِاٰيٰتِنَا فَاُولٰٓئِكَ لَهُمْ عَذَابٌ مُّهِيْنٌ ﴿٥٧﴾ وَالَّذِيْنَ
هَاجَرُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ ثُمَّ قُتِلُوْٓا اَوْ مَاتُوْا لَيَرْزُقَنَّهُمُ
اللّٰهُ رِزْقًا حَسَنًا ؕ وَاِنَّ اللّٰهَ لَهُوَ خَيْرُ الرّٰزِقِيْنَ ﴿٥٨﴾
لَيُدْخِلَنَّهُمْ مُّدْخَلًا يَّرْضَوْنَهٗ ؕ وَاِنَّ اللّٰهَ لَعَلِيْمٌ
حَلِيْمٌ ﴿٥٩﴾ ذٰلِكَ ۚ وَمَنْ عَاقَبَ بِمِثْلِ مَا عُوْقِبَ بِهٖ
ثُمَّ بُغِيَ عَلَيْهِ لَيَنْصُرَنَّهُ اللّٰهُ ؕ اِنَّ اللّٰهَ لَعَفُوٌّ غَفُوْرٌ ﴿٦٠﴾
ذٰلِكَ بِاَنَّ اللّٰهَ يُوْلِجُ الَّيْلَ فِي النَّهَارِ وَيُوْلِجُ النَّهَارَ
فِي الَّيْلِ وَاَنَّ اللّٰهَ سَمِيْعٌۢ بَصِيْرٌ ﴿٦١﴾ ذٰلِكَ بِاَنَّ اللّٰهَ هُوَ
الْحَقُّ وَاَنَّ مَا يَدْعُوْنَ مِنْ دُوْنِهٖ هُوَ الْبَاطِلُ وَاَنَّ
اللّٰهَ هُوَ الْعَلِيُّ الْكَبِيْرُ ﴿٦٢﴾ اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ اَنْزَلَ
مِنَ السَّمَآءِ مَآءً ۫ فَتُصْبِحُ الْاَرْضُ مُخْضَرَّةً ؕ اِنَّ
اللّٰهَ لَطِيْفٌ خَبِيْرٌ ﴿٦٣﴾ لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَمَا
فِي الْاَرْضِ ؕ وَاِنَّ اللّٰهَ لَهُوَ الْغَنِيُّ الْحَمِيْدُ ﴿٦٤﴾



56. ఆ దినమున సర్వాధికారము దేవునికే చెల్లును. వారిమధ్య తీర్పు చేయును. కావున ఎవరు విశ్వసించి సత్కార్యములు చేసియుందురో వారు స్వర్గవనము నందలి సౌఖ్యము ననుభవింతురు. 57. ఎవరు విశ్వసింపక మా సూచనలను తిరస్కరించి యుందురో అవమాన పఱచునట్టి శిక్ష వారికిఁ గలదు. 58. ఎవరు దేవుని మార్గమందు తమ యిండ్లను వదలిపోయి వధింపఁబడిరో లేదా మృతినొందిరో వారికి దేవుఁడు మంచి ఫలితము నొసంగును. దేవుఁడు అందఱి కంటె శ్రేష్ఠముగ నొసంగువాఁడు. 59. వారికి మిక్కిలి ఇష్టమైన ప్రదేశమందు తప్పక వారిని ప్రవేశింపఁజేయును. అల్లాః సర్వము తెలిసినవాఁడు, ఓర్పు గలవాఁడు. 60. ఇది వింటిరి. తనకు గలిగినంత బాధకు సమానముగ ప్రతీకార మొనర్చిన వానికి తిరిగి వానిపై దౌర్జన్యము గలిగినచో తప్పక దేవుఁడు వానికి సహాయము చేయును. నిశ్చయముగ అల్లాః అనుగ్రహించువాఁడు, క్షమించువాఁడు. 61. ఇది (విశ్వాసులకు సహాయము) దేవుఁడు రాత్రిని పగటి యందును పగటిని రాత్రియందును ప్రవేశింపఁజేయు చుండుటవలనను అల్లాః సర్వము వినుచు చూచు చున్నందువలనను గలిగెను. 62. ఇది (విశ్వాసులకు సహాయము) దేవుఁడే సత్యమైనవాఁడును. అవిశ్వాసులు ఆతనిని వదలి ఆరాధించునట్టి దేవతలు కల్పితములును దేవుఁడే సర్వోన్నతుఁడును అందఱికంటె గొప్పవాఁడును అగుటవలన గలిగెను. 63. ఏమి? దేవుఁడు ఆకాశమునుండి నీరు కురియించిన పిదప భూమి పచ్చికతో నిండిపోవుటను నీవు చూడవా! నిశ్చయముగ దేవుఁడు దయాళువు, సర్వజ్ఞుఁడు. 64. ఆకాశములలోను భూమిలోనున్న సమస్తము ఆతనిదే. నిశ్చయముగ దేవుఁడే అక్కఱ లేనివాఁడు. స్తుతింపఁదగిన వాఁడు.

65. అలమ్-తర-అన్నల్లాహ-సఖ్-ఖర-లకుమ్-మాఫిల్-అర్జి-వల్-పుల్క-తజ్రీ-ఫిల్-బహ్రి-బి-అమ్-రిహీ. వ-యుమ్-సికుస్-సమాఅ-అన్-తఖేతే-అలల్-అర్జి-ఇల్లా-బి-ఇజ్-నిహీ-ఇన్నల్లాహ-బిన్నాసి-ల-రఊ-పుర్-రహీమ్. 66. వ-హు-వల్లజీ-అహ్యాకుమ్-సుమ్మ-యుమీ-తుకుమ్-సుమ్మ-యుహ్-యీకుమ్. ఇన్నల్-ఇన్సాన-ల-కపూర్. 67. లి-కుల్లి-ఉమ్మతిన్-జతల్నా-మన్-సకన్-హుమ్-నాసి-కూహు-ఫలా-యునా-జి-ఉన్నక-ఫిల్-అమ్రి-వద్ఉ-ఇలా-రబ్బిక-ఇన్నక-ల-అలా-హుదమ్-ముస్-తఖీమ్. వఇన్-జాదలూక-ఫఖులి-ల్లాహు-అత్‌లము-బిమాతత్‌మ-లూన్. 68. తల్లాహు-యహ్-కుము-బైనకుమ్-యౌమల్-ఖియా-మతి-ఫీమా-కున్తుమ్-ఫీహి-తఖ్-తలిఫూన్. 70. అలమ్-తత్-లమ్-అన్నల్లాహ-యత్-లము-యాఫిస్-సమాఇ-వల్-అర్జి. ఇన్న-జాలిక-ఫీ-కితా-బిన్. ఇన్న-జాలిక-అలల్లాహి-యసీర్. 71. వ-యత్-బుదూన-మిన్-దూనిల్లాహి-మా-లమ్-యునజ్-జిల్-బిహీ-సుల్-తానన్-వమా-లైన-లహుమ్-బిహీ-ఇల్మున్. వమా-లిజ్-జాలిమీన- మిన్-నసీరు. 72. వ-ఇజా-తుత్లా-అలైహిమ్-ఆయాతునా-బయ్యి-నాతిన్-తత్-రిపు-ఫీ-వుజూహిల్-లజీన-కఫ-రుల్-మున్కర. యకా-దూన-యస్-తూన-బిల్ల-జీన యత్లూన-అలైహిమ్-ఆయాతినా-ఖుల్-అఫ-ఉనబ్బి-ఉకుమ్-బి-షర్రిమ్-మిన్-జాలికుమ్. అన్నారు. వఅద-హల్లాహుల్-లజీన-కఫరూ-వ-బీసల్-మసీర్.

اقترب للناس ١٧ ٣٤١ الحج ٢٢

اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ سَخَّرَ لَكُمْ مَّا فِى الْاَرْضِ وَالْفُلْكَ تَجْرِىْ
فِى الْبَحْرِ بِاَمْرِهٖ ؕ وَيُمْسِكُ السَّمَآءَ اَنْ تَقَعَ عَلَى الْاَرْضِ
اِلَّا بِاِذْنِهٖ ؕ اِنَّ اللّٰهَ بِالنَّاسِ لَرَءُوْفٌ رَّحِيْمٌ ﴿٦٥﴾ وَهُوَ الَّذِىْۤ
اَحْيَاكُمْ ثُمَّ يُمِيْتُكُمْ ثُمَّ يُحْيِيْكُمْ ؕ اِنَّ الْاِنْسَانَ لَـكَفُوْرٌ ﴿٦٦﴾
لِكُلِّ اُمَّةٍ جَعَلْنَا مَنْسَكًا هُمْ نَاسِكُوْهُ فَلَا يُنَازِعُنَّكَ فِى
الْاَمْرِ وَادْعُ اِلٰى رَبِّكَ ؕ اِنَّكَ لَعَلٰى هُدًى مُّسْتَقِيْمٍ ﴿٦٧﴾
وَاِنْ جَادَلُوْكَ فَقُلِ اللّٰهُ اَعْلَمُ بِمَا تَعْمَلُوْنَ ﴿٦٨﴾ اَللّٰهُ
يَحْكُمُ بَيْنَكُمْ يَوْمَ الْقِيٰمَةِ فِيْمَا كُنْتُمْ فِيْهِ تَخْتَلِفُوْنَ ﴿٦٩﴾ اَلَمْ
تَعْلَمْ اَنَّ اللّٰهَ يَعْلَمُ مَا فِى السَّمَآءِ وَالْاَرْضِ ؕ اِنَّ ذٰلِكَ فِىْ كِتٰبٍ ؕ
اِنَّ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرٌ ﴿٧٠﴾ وَيَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مَا
لَمْ يُنَزِّلْ بِهٖ سُلْطٰنًا وَّمَا لَيْسَ لَهُمْ بِهٖ عِلْمٌ ؕ وَمَا لِلظّٰلِمِيْنَ
مِنْ نَّصِيْرٍ ﴿٧١﴾ وَاِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيٰتُنَا بَيِّنٰتٍ تَعْرِفُ فِىْ
وُجُوْهِ الَّذِيْنَ كَفَرُوا الْمُنْكَرَ ؕ يَكَادُوْنَ يَسْطُوْنَ بِالَّذِيْنَ
يَتْلُوْنَ عَلَيْهِمْ اٰيٰتِنَا ؕ قُلْ اَفَاُنَبِّئُكُمْ بِشَرٍّ مِّنْ ذٰلِكُمْ ؕ
اَلنَّارُ ؕ وَعَدَهَا اللّٰهُ الَّذِيْنَ كَفَرُوْا ؕ وَبِئْسَ الْمَصِيْرُ ﴿٧٢﴾ ع ٨ ١٦

منزل ٤

65. దేవుఁడు భూమిలోనున్న సమస్తమును, సముద్రములో అతని యాజ్ఞచే నడచు నావలను మీకు వశముచేసి యుండుటను, అతని సెలవు లేనిదే ఆకాశము భూమిపై పడకుండ ఆఁపియుండుటను నీవు చూడవా! నిశ్చయముగ దేవుఁడు జనుల విషయమున చాల కనికరమును అనుగ్రహమును గలవాఁడు. 66. అతఁడే మీకు ప్రాణము నొసంగుచున్నాఁడు. మరల మిమ్ము చంపుచున్నాఁడు. మరల మిమ్ము సజీవులఁజేయును, నిశ్చయముగ మానవుఁడు చాల కృతఘ్నుఁడు. 67. ప్రతి జాతివారికిని ఒక్కొక్క పద్ధతి నియమించి యున్నారము. వారు దాని ననుసరించు చున్నారు. కావున వారు దాని విషయమున నీతో వాదులాడ కూడదు. నీవు నీ ప్రభువు వైపునకు పిలుచుచుండుము. నిశ్చయముగ నీవు స్థిరమైన సన్మార్గమందున్నావు. 68. వారు నీతో వాదులాడినచో “మీరు చేయునది దేవునికి బాగుగ తెలియును. 69. మీరు అభిప్రాయ భేదము పొందియున్న విషయములను గూర్చి దేవుఁడు తీర్పు దినమందు మీ మధ్య తీర్పుచేయును. అని పలుకుము. 70. భూమ్యాకాశములందుండు సమస్తము దేవునికి తెలియును అని నీకు తెలియదా! నిశ్చయముగ అదంతయు గ్రంథములో నున్నది. నిశ్చయముగ అది దేవునికి చాల సులువైనది. 71. వారు (అవిశ్వాసులు) ఎద్దాని విషయమున ప్రమాణము దేవుని నుండి రాలేదో దేవుని వదలి అద్దానిని ఆరాధించు చున్నారు. వారి వద్ద దానిఁ గూర్చి బుద్ధి సూచనయు లేదు. దుర్మార్గులకు తోడుపడు వాఁడెవఁడును లేఁడు. 72. మా స్పష్టమైన వాక్యములను పఠించి వారికి వినిపించు నపుడు వారి ముఖములందు తిరస్కార (భావ)ము నీవు కనుఁగొందువు. మా వాక్యములను పఠించి వారికి వినిపించు నట్టి వారిపై బడుటకు వారు సంసిద్ధు లగుదురు. దీనికంటె చాల చెడ్డదైన దానిని మీకు తెలుపుదునా! అది నరకము. తిరస్కరించిన వారి కొఱకు దానిని గూర్చి దేవుఁడు వాగ్దానము చేసియున్నాఁడు. అది చాల చెడ్డనివాసము, అని (ఓ ప్రవక్త!) పలుకుము.

73. యా-అయ్యు-హన్నాసు-జురిబ-మసలున్-ఫస్-
తమిడేం-లహూ-ఇన్నల్ల-జీన-తద్ఊన-మిన్-దూనిల్లాహి-
లన్-యఖ్-లుఖూ-జుబా-బన్-వల-విజ్-తమఉ-లహూ.
వ-ఇన్-యస్-లుబ్-హుముజ్-జుబాబు-షైఅల్-లాయస్-
తన్-ఖిజూహు-మిన్హు-జఉ-ఫత్-తాలిబు-వల్-మత్-
లూబ్. 74. మా-ఖద-రుల్లాహ-హఖ్ఖ-ఖద్రిహీ.
ఇన్నల్లాహ-ల-ఖవియ్యున్-అజీజ్. 75. అల్లాహు-యస్-
తఫీ-మినల్-మలా-ఇకతి-రుసులన్-వ-మినన్-నాసి.
ఇన్నల్లాహ-సమీ-ఉమ్-బసీర్. 76. యత్-లము-మా-
బైన-ఐదీ-హిమ్-వమా-ఖల్-ఫహుమ్-వ-ఇల-ల్లాహి-తుర్-
జఉల్-ఉమూర్. 77. యా-అయ్యు-హల్లజీన-ఆమ-నుర్-
కఊవస్-జుదూ-వఅ్-బుదూ-రబ్బకుమ్-వఫ్-అలుల్-
ఖైర-లఅల్లకుమ్-తుఫ్-లిహూన్. 78. వ-జాహిదూ-ఫిల్లాహి-
హఖ్ఖ-జిహాద్దిహి. హువజ్-తబాకుమ్-వమా-జఅల-
అలైకుమ్-ఫిద్-దీని-మిన్-హరజిన్-మిల్లత-అబీకుమ్-
ఇబ్రాహీమ. హువ-సమ్మా-కుముల్-ముస్-లిమీన్. మిన్-
ఖబ్లు-వఫీ-హాజా-లి-యకూనర్-రసూలు-షహీ-దన్-
అలైకుమ్-వ-తకూనూ-షుహ-దాఅ-అలన్నాసి-ఫ-అఖీ-
ముస్-సలాత-వ-ఆతుజ్-జకాత-వఅ్-తసిమూ-బిల్లాహి-
హువ-మౌలా-కుమ్-ఫ-నిఅ్-మల్-మౌలా-వ-నిఅ్-మన్-
నసీర్.



يٰۤاَيُّهَا النَّاسُ ضُرِبَ مَثَلٌ فَاسْتَمِعُوْا لَهٗ ؕ اِنَّ الَّذِيْنَ
تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ لَنْ يَّخْلُقُوْا ذُبَابًا وَّلَوِ
اجْتَمَعُوْا لَهٗ ؕ وَاِنْ يَّسْلُبْهُمُ الذُّبَابُ شَيْـًٔا لَّا يَسْتَنْقِذُوْهُ
مِنْهُ ؕ ضَعُفَ الطَّالِبُ وَالْمَطْلُوْبُ ﴿٧٣﴾ مَا قَدَرُوا اللّٰهَ
حَقَّ قَدْرِهٖ ؕ اِنَّ اللّٰهَ لَقَوِيٌّ عَزِيْزٌ ﴿٧٤﴾ اَللّٰهُ يَصْطَفِيْ مِنَ
الْمَلٰٓئِكَةِ رُسُلًا وَّمِنَ النَّاسِ ؕ اِنَّ اللّٰهَ سَمِيْعٌۢ بَصِيْرٌ ﴿٧٥﴾
يَعْلَمُ مَا بَيْنَ اَيْدِيْهِمْ وَمَا خَلْفَهُمْ ؕ وَاِلَى اللّٰهِ تُرْجَعُ
الْاُمُوْرُ ﴿٧٦﴾ يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا ارْكَعُوْا وَاسْجُدُوْا وَ
اعْبُدُوْا رَبَّكُمْ وَافْعَلُوا الْخَيْرَ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ۚ ﴿٧٧﴾ السجدة
وَجَاهِدُوْا فِى اللّٰهِ حَقَّ جِهَادِهٖ ؕ هُوَ اجْتَبٰىكُمْ وَمَا
جَعَلَ عَلَيْكُمْ فِى الدِّيْنِ مِنْ حَرَجٍ ؕ مِلَّةَ اَبِيْكُمْ
اِبْرٰهِيْمَ ؕ هُوَ سَمّٰىكُمُ الْمُسْلِمِيْنَ ۙ مِنْ قَبْلُ وَفِيْ هٰذَا
لِيَكُوْنَ الرَّسُوْلُ شَهِيْدًا عَلَيْكُمْ وَتَكُوْنُوْا شُهَدَآءَ عَلَى
النَّاسِ ۖ فَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَاعْتَصِمُوْا
بِاللّٰهِ ؕ هُوَ مَوْلٰىكُمْ ۚ فَنِعْمَ الْمَوْلٰى وَنِعْمَ النَّصِيْرُ ﴿٧٨﴾ ع



73. ఓ జనులారా! ఒక యుదాహరణము చెప్పఁబడు చున్నది. దానిని చెవి యొగ్గి వినుఁడు. దేవుని వదలి మీరు
ఎవరిని ఆరాధించు చున్నారో వారందఱును చేరి ఒక యీఁగను సృష్టింపఁజాలరు. ఈఁగ వారి నుండి ఏమైనను
లాఁగుకొని పోయినచో వారు దానిని తిరిగి లాఁగుకొనఁ జాలరు. కోరువాఁడును కోరఁబడు వారును బలహీనులు.
74. వారు దేవునిని సరిగఁ దెలిసికొన లేదు. నిశ్చయముగ దేవుఁడు బలము గలవాఁడు సర్వశక్తుఁడు. 75. దేవుఁడు,
దేవదూతల నుండియు, జనుల నుండియు, దూతల నెన్నుకొను చున్నాఁడు. నిశ్చయముగ దేవుఁడు సర్వము
వినువాఁడు. చూచువాఁడు. 76. వారి కెదుట నున్నదియు వారికి వెనుక నున్నదియు సమస్తము అతనికి తెలియును.
అన్ని విషయములును దేవుని వద్దకే పోవలసి యున్నవి. 77. ఓ విశ్వసించిన వారలార! మీరు (నమాజులో) వంగుఁడు.
సాష్టాంగ పడుఁడు. మీ ప్రభువును ఆరాధింపుఁడు. మీరు సత్కార్యములు చేయుఁడు. మీరు మేలు పొందుదురు.
78. దేవుని కొఱకు తగినట్లు బాగుగ పాటు పడుఁడు. (1) అతఁడు మిమ్ము ఎన్నుకొనెను. దేవుఁడు మత విషయములో
మీపై ఎట్టి భారము వేయలేదు. (2) మీ తండ్రియగు ఇబ్రాహీము మతముపై స్థిరముగ నుండుఁడు. ఖురానునకు
పూర్వమును ఖురాను నందును దేవుఁడే మీకు ముసల్మానులు అని పేరుపెట్టెను. ప్రవక్త మీకు సాక్షిగను మీరు
ప్రజలకు సాక్షులుగ నుండుటకు మిమ్ము ఎన్నుకొనెను. కావున మీరు నమాజును స్థిరముగ చేయుఁడు. జకాతు
చెల్లింపుఁడు. మీరు దేవునినే స్థిరముగ ఆశ్రయించి యుండుఁడు. అతఁడే మీకు పోషకుఁడు. అతఁడు మంచి
పోషకుఁడు. మఱియు మంచి సహాయుఁడు.